
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

మంచిర్యాల

శనివారం 12-8-2017

- జిల్లాలో ప్రధాన అధికారులు కొరత
- డీఆర్వో, జేసీ, ఆర్డీవో పోస్టులు ఖాళీ
- కలెక్టర్‌కు ఉట్నూర్ ఐటీడీఏ అధికారిగా అదనపు బాధ్యతలు
- ఇన్‌చార్జి డీఆర్వోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్
- అదనపు బాధ్యతలతో అధికారులు బిజీ
- సకాలంలో సమస్యలు పరిష్కారం కాక ప్రజల ఇక్కట్లు

ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినప్పటికీ అన్ని శాఖలకు అధికారులను కేటాయించకపోవడంతో ఇన్‌చార్జిల పాలన కొనసాగుతోంది. జిల్లాలో డీఆర్వో, జేసీ, ఆర్డీవో పోస్టులకు పూర్తి స్థాయి అధికారులు లేరు. దీంతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంకను ఇన్‌చార్జి డీఆర్వోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మైనార్టీ సంక్షేమ అధికారిగా ఉన్న శ్యామలాదేవికి మంచిర్యాల ఆర్డీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లాలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్, డ్రగ్స్ కంట్రోలర్ లేడు. జిల్లా స్థాయి అధికారులందరినీ సమన్వయపరిచే కలెక్టర్ ఆర్వీ కర్ణన్ కూడా ఉట్నూరు ఐటీడీఏ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో తమ సమస్యలు సకాలంలో పరిష్కారం కావడం లేదని పలువురు లబ్ధిదారులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అన్ని శాఖలకు పూర్తి స్థాయిలో అధికారులను నియమించాలని కోరుతున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

9

ఇన్‌చార్జిలే దిక్కు..



గుణాత్మక విద్యను అందించాలి

- డీఈవో రవికాంత్‌రావు

◆ కోటపల్లి

7



కోటపల్లిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

ఓపెన్‌కాస్ట్ సర్వేను అడ్డుకున్న

ఇందారం గ్రామస్థులు

- ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్

8



గూడెం ఆలయంలో భక్తులు క్యూ

ఆలయాలకు 'శ్రావణ' శోభ

20

గిరిజనులకు

12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్

7

రహ'దారి' తప్పుతోందా?

- మంచిర్యాలలో వివాదాస్పదంగా రింగ్‌రోడ్డు అంశం
- 2012 శాటిలైట్ సర్వేకు భిన్నంగా కొత్త మార్గం!
- బడాబాబుల భూములు కాపాడుకునేందుకే.. దిశను మారుస్తున్నారనే అనుమానాలు
- ఆందోళనను ఉధృతం చేస్తున్న బాధితులు
- మాస్టర్ ప్లాన్ ప్రకారమే రోడ్డు నిర్మించాలని డిమాండ్

మంచిర్యాలలో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఐదేళ్ల క్రితం ప్రతిపాదించిన రింగ్ రోడ్డు ప్రస్తుతం వివాదాస్పదమవుతున్నది. 2012 శాటిలైట్ సర్వే ప్రకారం నిర్దేశించిన మార్గాన్ని కాకుండా తాజాగా మున్సిపల్ అధికారులు 'దారి' మళ్లించేందుకు ప్రయత్నిస్తున్న తీరు, విమర్శలకు తావిస్తున్నది. రియల్ వ్యాపారులు, బడాబాబులు తమ భూములను కాపాడుకునేందుకు తెరవెనుక మంత్రాంగం నడపడంతోనే రింగ్ రోడ్డు దిశ మార్చే ప్రయత్నాలు మొదలయ్యాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులను స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారమే రోడ్డు నిర్మించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

◆ మంచిర్యాల టౌన్

9



గోపాల్‌వాడ వద్ద రింగ్ రోడ్డు నిర్మించనున్న స్థలం ఇదే

ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

ప్రైవేట్ పాఠశాలల్లో డీసీఈబీ ప్రశ్నపత్రాలనే వినియోగించాలి

- భీంరావ్, ఉమ్మడి పరీక్షల సంస్థ కార్యదర్శి, మంచిర్యాల జిల్లా



శ్రీరాంపూర్ : ఉమ్మడి జిల్లా నుంచి పాలన సౌలభ్యం కోసం డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ)ను విభజించి మంచిర్యాల జిల్లాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని జిల్లా కార్యదర్శి కొండు భీంరావ్ పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో పాఠశాలలకు పరీక్షలు ఎలా నిర్వహిస్తారు?

అధికారి : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరంలో రెండుమార్లు నిర్వహించే సంగ్రహణాత్మక పరీక్షలు (ఎస్ఏ1,ఎస్ఏ2) నిర్వహిస్తాం. పరీక్షల నిర్వహణకు ప్రశ్న పత్రాలు సిద్ధం చేయడానికి కమిటీ ఏర్పాటు చేశాం. ఈ పత్రాలను ఎస్‌సీఈఆర్‌టీ విద్యాశాఖ డైరెక్టర్ల ఆమోదానికి పంపించాం. ఎస్‌సీఈఆర్‌టీ ఆమోదం పొందగానే ప్రశ్నపత్రాలు ముద్రించి సకాలంలో సంబంధిత కేంద్రాలకు చేరవేస్తాం.

ఆంధ్రజ్యోతి : ఏయే తరగతులకు ప్రశ్నపత్రాలు తయారు చేస్తారు?

అధికారి : ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లోని 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఎస్ఏ1, ఎస్ఏ2 ప్రశ్నపత్రాలు తయారు చేస్తాం. 1-5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే ప్రశ్నపత్రాలు అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని పాఠశాలలకు ప్రశ్నపత్రాలు అందజేస్తారు?

అధికారి : జిల్లాలోని 506 ప్రాథమిక, 96 ప్రాథమికోన్నత, 108 ఉన్నత పాఠశాలలకు, 237 ప్రైవేట్ పాఠశాలలకు ప్రశ్నపత్రాలు పంపిణీ చేస్తాం. ఇందులో ప్రభుత్వ పాఠశాలల్లో 53,561మంది, ప్రైవేట్ పాఠశాలల్లో 51వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని ప్రశ్నపత్రాల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు?

అధికారి : జిల్లాలో ఆరు డీసీఈబీ ప్రశ్నపత్రాల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశాం. మంచిర్యాలలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, లక్సెట్టిపేటలోని బాలికోన్నత పాఠశాల, చెన్నూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బెల్లంపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మందమర్రిలోని జడ్పీ హైస్కూల్, తాండూరులోని జడ్పీ హైస్కూల్‌లో పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి : పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

అధికారి : ప్రభుత్వం డీసీఈబీ ద్వారా అందించే ప్రశ్నపత్రాలను ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఖచ్చితంగా అమలు చేసే విధంగా చూస్తాం. ప్రైవేట్ పాఠశాలలు సొంత ప్రశ్నపత్రాలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. మానిటరింగ్ బృందాలతో పాఠశాలలను తనిఖీ చేస్తూ ప్రభుత్వ ప్రశ్నపత్రాలు వినియోగించుకునేలా చేస్తాం.

ఆంధ్రజ్యోతి : డీసీఈబీ పరీక్ష ఫీజులు ఎలా చెల్లించాలి?

అధికారి : జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు 6,7,8తరగతులకు ఒక్కో విద్యార్థికి 60 రూపాయలు, 9,10 తరగతుల విద్యార్థులు రూ.80 చెల్లించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 6,7,8 తరగతులకు పరీక్ష ఫీజు చెల్లించనవసరం లేదు. 9,10 తరగుతల విద్యార్థులు రూ.60 చెల్లించాలి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సెక్రెటరీ డీసీఈబీ మంచిర్యాల పేరుపై మెయిన్ బ్రాంచి ఎస్‌బీఐలో ఖాతా నెంబర్ 62505312314730 అకౌంట్‌లో పరీక్ష ఫీజులను జమ చేయాలి.



కొరవడుతున్న పఠనాసక్తి

● పుస్తక పఠనంతో ఎన్నో ప్రయోజనాలు ● నేడు గ్రంథాలయ దినోత్సవం

నెన్నెల : పుస్తకం హస్తభూషణం. వ్యక్తి వికాసానికి దర్పణం. అంతకుమించి మంచి స్నేహితుడు. అందుకేనోమో చిరిగిన చొక్కానైనా తొడుక్కో ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అన్నారు పెద్దలు. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పుస్తక పఠనం రానురాను సన్నగిల్లుతోంది. తరగతి పుస్తకాలను చదివే ఓపిక విద్యార్థులకు లేదని స్పష్టం అవుతోంది. పుస్తకాలను తప్పుల్లేకుండా చదివే విద్యార్థుల సంఖ్య రాను రాను తగ్గిపోతోంది. రెండో తరగతి పుస్తకాన్ని ఐదో తరగతి విద్యార్థులు తప్పుల్లేకుండా చదవలేకపోతున్నారు. అందుకు పిల్లల్లో పుస్తక పఠనా ప్రమాణాలు తగ్గిపోవడమే కారణమని నిపుణులంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని ఈ విధమైన పరిస్థితి ఆందోళన కలించేదిగా ఉందని పేర్కొంటున్నారు. ఒక్క విద్యార్థుల్లోనే కాదు సాధారణంగా చదుకున్నవారిలో, యవతలో పుస్తక ప్రేమికుల సంఖ్య తక్కువగానే ఉంది. ఫలితంగా పాఠకులు లేక గ్రంథాలయాలు వెలవెలపోతున్నాయి. శనివారం గ్రంథాలయ దినోత్సవం సంద్భంగా ప్రత్యేక కథనం.

● నేపథ్యం...

గ్రంథాలయ శాస్త్రానికి అర్థాన్ని కల్పించి, దాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన మహనీయుడు తమిళనాడుకు చెందిన డాక్టర్ షీమాలీ రంగనాథన్. ఆయన్ను గ్రంథాలయ పితామహుడిగా కొనియాడతారు. కోలాన్ క్లాసిఫికేషన్ అనే పద్ధతితో పాటు గ్రంథాలయాలపై 60 పుస్తకాలు వేల సంఖ్యలో వ్యాసాలు రాశారు. రంగనాథన్ జన్మదినమైన ఆగస్టు 12ను జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటారు.

● కారణాలు అనేకం...

చదవడంపై ఆసక్తి తగ్గడానికి అనేక కారణాలు ఉన్నాయి. గతంలో ప్రాథమిక స్థాయిలో అక్షరాలు, గుణింతాలు, పదాలు, వాక్యాలు పాఠాలు వల్లించేవారు ప్రస్తుతం కృత్యాధార బోధన చేపడుతున్నారు. అందుకు రూపొందిస్తున్న పాఠ్యప్రణాళికలు భిన్నంగా ఉంటున్నాయి. ముందుగా కథల రూపంలో పాఠాలు తరువాత వాక్యాలు, పదాలు, అక్షరాలు గుర్తుపట్టడం విద్యార్థులు చేయాల్సి వస్తోంది. దీంతో సంయుక్తాక్షరాలు, ద్విత్వాక్షరాలు సక్రమంగా పలకలేని పరిస్థితి ఒకటైతే గ్రేడ్ల సాధన కోసమే పాఠాల బోధన ఉంటోంది. యువత విషయానికి వస్తే టీవీలు, సెల్‌ఫోన్లలో మునిగితేలుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ తదితరాల వినియోగంతో పుస్తక పఠనం తగ్గిందని నిపుణులంటున్నారు.

● ప్రయోజనాలు ఇవి..

పుస్తక పఠనంతో ఏకాగ్రత అలవడుతుంది, మెదడు ఉత్తేజితం అవుతుంది. భాషాపరిజ్ఞానం, భావవ్యక్తీకరణ, వాక్చాతుర్యం పెరుగుతాయి. తార్కిక ఆలోచనా సరళితో పాటు క్రమశిక్షణ అలవడుతుంది. జీవన శైలిలో మంచి మార్పునకు అవకాశం ఏర్పడతుంది. మంచి ఆలోచనలు పెరిగి నీతివంతమైన జీవన విధానంతో పాటు చెడు అలవాట్లకు లోనుకారు.

● ఇలా చేయాలి

పుస్తక పఠనం అలవడేందుకు పాఠశాలల్లో బహిరంగంగా చదివే పోటీలు నిర్వహించాలి. ఉచ్ఛారణ పద్ధతులు తెలియజేయాలి. తెలుగు, ఆంగ్లం, సామాజిక శాస్త్రాలు ఏవైప్పటికీ ముందుగా పాఠాలు చక్కగా వల్లించే ప్రక్రియ విద్యార్థికి అలవడేలా చేయాలి. ప్రభుత్వం గ్రామీణ గ్రంథాలయాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి. ఇందుకు నిధులు కేటాయించి, చరిత్ర, సాహిత్యం, ప్రతిభావంతుల జీవిత విశేషాలు, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. తల్లిదండ్రులు పిల్లలకు కేవలం మార్కుల కోసమే కాకుండా చిన్నతనం నుంచే పుస్తక పఠనంపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి. పుస్తక పఠనంలో ఉండే ఆనందాన్ని ఆస్వాదించడం నేర్పితే మంచి ఫలితాలు ఉంటాయి.

● జిల్లాలోని గ్రంథాలయాల వివరాలు

మంచిర్యాలలో జిల్లా గ్రంథాలయంతో పాటు జిల్లాలోని 18 మండలాల్లో 14 శాఖా గ్రంథాలయాలున్నాయి. వాటిలో మొత్తంగా 1,19,825 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. మంచిర్యాల, చెన్నూరు, మందమర్రి, కాసీపేట, తాండూరులలో లైబ్రరీలకు సొంత భవనాలున్నాయి. మిగతా చోట్ల స్థానిక సంస్థలు సమకూర్చిన ఇళ్లల్లో గ్రంథాలయాలు కొనసాగుతున్నాయి. మంచిర్యాల గ్రంథాలయంలో 23,360, బెల్లంపల్లిలో 15,500లు, చెన్నూరులో 17,723 పుస్తకాలు ఉన్నాయి. అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విద్య, కాంపిటేటివ్, హెల్త్, జనరల్ నాలెడ్జ్, నవలలు, కథలు, చరిత్ర, సాహిత్యం, పౌరాణికం, రామాయణం, మహాభారతం, తత్వశాస్త్రం, సాంఘిక, సామాన్య, గణితశాస్త్ర పుస్తకాలు, జీవిత చరిత్రలు, వివిధ అకాడమిక్ పుస్తకాలు, తెలుగు, హింది, ఇంగ్లీషు భాషల్లో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

పాఠశాలలే పునాదిగా మారాలి

- విజయలక్ష్మి, సెర్ప్ ఏపీఎం



పిల్లల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించే దిశగా ఇంట్లో, పాఠశాలల్లో పరిస్థితులు లేవు. ప్రస్తుతం తక్కువ సమయంలో పరీక్షలకు సన్నద్ధమవడం యువతకు అలవాటుగా మారింది. దీంతో పుస్తకాలపై పట్టు లేకుండాపోతోంది. పూరిస్థాయి పరిజ్ఞానం పొందలేకపోతన్నారు. ముఖ్యంగా ఈ అలవాటు బాల్యం నుంచి అలవడాలి. అందుకు పాఠశాలలు పునాదిగా మారాలి.

విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలి

- బాబ్జీ రాజమల్లు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, నెన్నెల



విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలి. ఖాళీ సమయాల్లో పుస్తకపఠనం అలవరుచుకోవాలి. పుస్తక పఠనంతో సానుకూల ఫలితాలు సాధ్యపడతాయి. ప్రశ్నలు జవాబుల కోసం చదవడం వేరు. పుస్తకాన్ని చదవడం వేరుగా భావించాలి. పాఠ్యపుస్తకాలు క్షుణ్ణంగా చదివిన వారే ఎక్కువ మార్కులు సాధించగలరు. భాషపై పట్టు వస్తుంది.

అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి

- విశ్వనాథం, లైబ్రేరియన్ మంచిర్యాల



మంచిర్యాల జిల్లా గ్రంథాలయంలో వీఆర్వో నుంచి సివిల్స్ ప్రిపరేషన్‌కు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. లైబ్రరీ అభివృద్ధిపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రూ. 5 లక్షలతో విద్య, ఉద్యోగాల పోటీ పరీక్షలకు కావాల్సిన బుక్స్ కొనుగోలు చేశాం. పాఠకుల సౌకర్యార్థం ఏసీలు ఏర్పాటు చేశాం. వంద రూపాయలతో సభ్యత్వం పొందితే పుస్తకాలు అందజేస్తాం.

మంత్రస్మరణ... వైశిష్ట్యం...

ఆధ్యాత్మికం

దండేపల్లి : మననత్ త్రాయతే మంత్రః అంటుంది శాస్త్రం. మననం చేసే కొలదీ రక్షించేది మంత్రం. మనస్సును రక్షిస్తుంది కనుక మంత్రమేనని కొందరంటారు. మంత్రాన్ని ఉచ్ఛరించేటప్పుడు స్వర పేటిక, నరాలు నిర్ణీత పద్ధతిలో పని చేస్తాయి. ఒక శబ్దాన్ని పలకాలంటే 72 స్నాయువులు పని చేస్తాయట. ఏయే రీతిలో స్నాయువులు పని చేస్తే ఆయా శబ్దాల నరాలు ఉత్తేజితాలవుతాయి. మంత్రోచ్ఛరణతో జనించే శబ్ద తరంగాలు చెవిపైనా, దాని ద్వారా ఇతర నరాలపై ప్రభావం చూపుతాయి. మంత్రనాదం వల్ల ఆనందం కూడా కలుగుతుంది. దేహంలో ఒకరకమైన విద్యుత్ ఉత్పాదన జరుగుతుంది. శరీరం చైతన్యవంతమవుతుంది... పవిత్రమవుతుంది. మంత్రస్మరణ వల్ల వాక్ శక్తి కూడా పెరుగుతుంది. అద్భుత మంత్ర సాహిత్యం మనకు వేదాల్లో దర్శనమిస్తుంది.

● మంత్రాల్లోని ప్రతి అక్షరం దేవతాశక్తికి బీజమే...

- గోవర్ధన రఘుస్వామి, గూడెం దేవాలయ ప్రధాన అర్చకులు



మంత్రాల్లోని ప్రతి అక్షరం దేవతాశక్తికి బీజమే. అందుకే వాటిని బీజాక్షరాలుగా వ్యవహరిస్తాం. అర్థాలేవైనా వాటిని పద్ధతి ప్రకారం పలికేతే ఆయా కోరికలు నెరవేరుతాయి. మంత్రస్మరణతో మనస్సు, బుద్ధి, చిత్తం, హృదయం, శరీరం, పరిశుద్ధమవుతాయి. మంత్రాలకు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ విశిష్టత ఉంది.

Employee Voice

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- శాంతకుమారి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

ఉద్యోగి వాయిస్



శ్రీరాంపూర్ : ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించే వరకు ఐక్య పోరాటాలు కొనసాగిస్తాం. ఈ నెల చివరి వరకు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. సెప్టెంబర్ 1న పెన్షనర్ల విద్రోహ పూరిత దినాన్ని పాటిస్తూ ఆందోళనలను ఉధృతం చేస్తాం. ప్రభుత్వం స్పందించకుంటే అక్టోబర్‌లో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. రాష్ట్రంలో సీపీఎస్ రద్దు కావాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఐక్య ఉద్యమంలో పాలుపంచుకోవాలి. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి సీపీఎస్ విధానం అమలుకు ప్రభుత్వం సిద్ధపడింది. గ్రాట్యూటీతో పాటు పెన్షన్ మంజూరు చేస్తూ ఇప్పటివరకు సీపీఎస్ ఖాతాలో నిల్వ ఉన్న మొత్తాన్ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని షరతు విధించారు. పెన్షన్ పొందడం ఉద్యోగి హక్కు. ప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి.

కార్మికుల ఆరోగ్యంపై యాజమాన్యం నిర్లక్ష్యం

● ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలెంద్ర సత్యనారాయణ

మందమర్రి రూరల్ : సింగరేణిలో విధి నిర్వహణలో భాగంగా అనారోగ్యాలపాలవుతున్న కార్మికులపై యాజమాన్యం, గుర్తింపు సంఘం నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలెంద్ర సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నల్ల బంగారాన్ని వెలికి తీసే క్రమంలో విష వాయువుల మధ్య పని చేస్తూ ఉత్పత్తే లక్ష్యంగా ముందుకు సాగుతూ కార్మికులు అనారోగ్యాల భారిన పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ, నాణ్యమైన వైద్యం అందకపోవడం వల్ల జబ్బులు నయం కాక రోజుల తరబడి ఆసుపత్రిలోనే ఉంటున్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు ఆరు నెలల పాటు సగం జీతం ఇచ్చిన సంస్థ ఆ తరువాత మెడికల్ చెకప్ చేసి సదరు కార్మికుడిని అండర్ గ్రౌండ్‌కు అన్‌ఫిట్ చేసి సర్ఫేస్‌లో నియమించాలని, లేక పోతే కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కాని అలా చేయకుండా కార్మికులను మెడికల్‌కు పిలవకుండా యాజమాన్యం నెలల తరబడి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

కార్మికులను ఇబ్బంది గురి చేస్తుందని ఈ విషయంలో గుర్తింపు సంఘం, టీబీజీకేఎస్ యాజమాన్యంకు వత్తాసు పలుకుతోందని పేర్కొన్నారు. కంపెనీకి వచ్చిన లాభాల వాటాలో 30 శాతం కార్మికులకు చెల్లించాలని, ప్రమోషన్ పాలసి సూపర్వైజర్లకు చార్జ్ అలవెన్సులు, క్యాడర్ స్కీంలు అములు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలను టీబీజీకేఎస్ అడ్డుకోవాలని చూస్తుందని కార్మిక వర్గం గమనించాలని పేర్కొన్నారు. కార్య క్రమంలో సుధర్శనం, రాజేషం, సత్యనారాయణ, ప్రభాకర్, సాయి, రాయమల్లు, మనోహర్, ఐలయ్య, లక్ష్మణ్, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

గుట్కాలు విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

● రూ. 3 లక్షల 50 వేల నిషేధిత పొగాకు ప్యాకెట్ల పట్టివేత



గుట్కాలు విక్రయిస్తున్న వారిని అరెస్టు చూపుతున్న పోలీసులు

మందమర్రి : మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, మందమర్రి పట్టణాల్లో గుట్కాలు విక్రయిస్తున్నటువంటి బండ శ్రీనివాస్, జైన శ్రీనివాస్, ఒద్దెల ప్రవీణ్‌కుమార్, ఉత్తారి తిరుపతిని అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుట్కా విక్రయదారుల అరెస్టు వివరాలను వెల్లడించారు.

మందమర్రి, సోమగూడెం, మంచిర్యాల, కాసిపేట ప్రాంతాల్లో గుట్కా విక్రయాలు సాగుతున్నాయని సమాచారం మేరకు నిఘా పెట్టామన్నారు. ఈ మేరకు తనిఖీ చేయగా నిషేధిత పొగాకు ప్యాకెట్లు నిలువ ఉన్నాయని తెలిపారు. వాటిని స్వాదీనం చేసుకొని వారిని అరెస్టు చేశామని తెలిపారు. ప్రభుత్వం నిషేదించిన పొగాకు వస్తువుల విక్రయాలు విక్రయించడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రజలను అనారోగ్యంపాలు చేసే వస్తువులు విక్రయిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. తమకున్న సమాచారం మేరకు మరికొన్ని షాపులపై నిఘా ఉంచామని తెలిపారు. సమావేశంలో ఎస్సై ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

భార్యను వేధించిన కేసులో భర్తతో సహా ఆరుగురిపై కేసు

కాగజ్‌నగర్ రూరల్: కాగజ్‌నగర్ మండలం అందవెల్లికి చెందిన లింగం స్వప్న అనే వివాహిత ఫిర్యాదు మేరకు ఆమె భర్త లింగం బాపుతో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఈసుగాం ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన మండలం గోలేటికి చెందిన తన భర్తతో పాటు అతని బంధువులు శారీరకంగా, మానసికంగా వేధించారని ఈ మేరకు ఈ నెల 6న లింగం స్వప్న ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టి లింగంబాపుతో పాటు అతని సోదరుడు నారాయణ, సోదరి సంతర్, మేనల్లుడు తిరుపతి, బావ రాజయ్య, అల్లుడు పెంటయ్య, మేనత్త కొడుకు శ్రీనులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

గుట్కా, ఖైని ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

● రామగుండం పోలీస్ కమిషనర్ విక్రంజీత్ దుగ్గల్

మంచిర్యాల టౌన్: రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో గుట్కా, ఖైని లాంటి పొగాకు ఉత్పత్తులపై నిషేధం అమలులో ఉందని, ఎవరైనా ఇలాంటి నిషేధిత ఉత్పత్తులను అమ్మినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొంత మంది వ్యాపారులు బిల్ పేపర్, జీఎస్టీ బిల్‌కూడా కట్టి సరుకు కొనుగోలు చేస్తున్నారని, అవి నిషేదిత ఉత్పత్తులు కాబట్టి అమ్మడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పై ఉత్పత్తులు విక్రయించిన వారికి కోప్ట చట్టం ప్రకారం 6 నెలల జైలు శిక్ష, లేదా 3 వేల రూపాయల జరిమానా లేదా రెండు శిక్షలు విధించే అవకాశాలున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆనారోగ్యం కలిగించే నిషేదిత ఉత్పత్తులు అమ్మేవారు వెంటనే మానుకోవాలని, లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

యువకుడి ఆత్మహత్య

జైనూర్: మండలంలోని జెండాగూడకు చెందిన పూసం బీరశావ్ అనే గిరిజన యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రాంధన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... కుటుంబ సభ్యులు మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వడం లేదనే బాధతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆయన పేర్కొన్నారు. శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం కోసం ఉట్నూర్ సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

నిరుపేద కుటుంబానికి అమృత కలశం అందజేత

దండేపల్లి: దండేపల్లి గ్రామానికి చెందిన పసుపునూటి మల్లిశ్వరీ అనే నిరుపేద మహిళ కుటుంబానికి దండేపల్లికి చెందిన ముత్యాపు హన్మండ్లు, మహేష్‌లు చేయూతనందించారు. ఈ నిరుపేద మహిళకు నూతన వస్త్రాలు, నెలకు సరిపడే నిత్యవసర సరుకులైన పెసర, కంది పప్పు, నూనె, చింత పండు, చెక్కర, ఇప్పు,తదితర వస్తువుల అమృత కలశాలను శుక్రవారం దండేపల్లి సత్యసాయి భజన మండలి సభ్యులతో కలిసి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి కన్వీనర్ రాపర్తి రాజన్న, సభ్యులు పసుపునూటి సత్యం సాయిరాం, గోళి ప్రభాకర్, బోల్లం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ మదన్‌లాల్

రెబ్బెన: రెబ్బెన మండలం పులికుంట వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. రెబ్బెన సీఐ మధన్‌లాల్ తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ నుంచి మంచిర్యాల వెళ్తున్న అంబులెన్స్(టీఎస్ 02 యూబీ 0966) ఎదురుగా వచ్చిన వాహనం(టీఎస్ 01 ఈఎఫ్1434)ను బలంగా ఢీకొనడంతో బాలమ్మ(60) తీవ్రంగా గాయపడిందన్నారు. బాధితురాలిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆరోగ్యకేంద్రానికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు. కాగా మృతురాలు ఆసిఫాబాద్‌కు చెందినదిగా తెలిపారు.

బియ్యం లారీ బోల్తా



బోల్తా పడిన లారీ

చింతలమానెపల్లి : మండలంలోని రవీంద్రనగర్ గ్రామంలో చౌకధరల దుకాణాలకు బియ్యంను తరలిస్తున్న లారీ (ఏపీ 16 హెచ్ 5499) మూలమలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. శుక్రవారం సిర్పూర్(టి) ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి మండలంలోని రవీంద్రనగర్, బాబాపూర్ చౌకధర దుకాణాలకు తరలిస్తున్న క్రమంలో మూలమలుపు వద్ద లారీ బోల్తా పడింది. లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి గాయాల పాలు కాకుండా తప్పించుకోగలిగాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ప్రకాష్, ఆర్ఐ రమేష్ నాయక్, ఎస్సై రాజ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన వివరాలను సేకరించారు. అనంతరం లారీలో ఉన్న బియ్యంను వేరే వాహనంలో తరలించారు.

ఘనంగా పుంజాల శివశంకర్ జయంతి



మాట్లాడుతున్న పుంజాల వినయ్‌కుమార్

మంచిర్యాల టౌన్: మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ 88వ జయంతి వేడుకలను శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. చత్రపతి సాహూ మహరాజ్ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో శివశంకర్ తనయుడు పుంజాల వినయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ శివశంకర్ అపారమైన ప్రజ్ఞ, సామాజిక న్యాయంపట్ల ఉన్న నిబద్ధత, త్యాగం వల్లనే దళితులకు, బీసీలకు న్యాయ వ్యవస్థలో చోటు దొరికిందన్నారు. అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో బీసీ రిజర్వేషన్‌తోపాటు ఏబీసీడీ వర్గీకరణకు ఆయన కారకుడన్నారు. అంతకుముందు నాయకులు శివశంకర్ చిత్రపటంవద్ద ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘర్షణ సమితి అధ్యక్షులు ఆరె శ్రీనివాస్, బోరిగం రాజారాం, గొల్లకుర్మ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాజన్నయాదవ్, టీఎమ్మార్పీఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, రైతు రక్షణయాత్ర కన్వీనర్ శ్రీపతి సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు అడ్డిచర్ల సాగర్, రచయిత బోనగిరి రాజిరెడ్డి, ఎండీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీపతి శ్రీనివాస్, మందమర్రి ఎంపీపీ కనకయ్య, న్యాయవాది కర్రె లచ్చన్న, టీఎన్‌జీఓ అధ్యక్షులు సరేష్, నాయకులు శ్రీపతి బాపు, తూముల నరేష్, నంసాని సత్యం, పడాల రవి, ఎర్రోళ్ల నరేష్, ఇండ్ల కిరన్, కందుల ప్రశాంత్, నాగేంద్ర, పాల్గొన్నారు.

హరితహారంలో పాల్గొన్న ఎన్‌సీసీ కేడెట్లు

మంచిర్యాల టౌన్: మంచిర్యాల పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో ఎన్‌సీసీ కెడెట్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ జాన్ వెస్లీ పాల్గొని మొక్కలు నాటారు. కెడెట్లే బాగా చదువుకొని దేశానికి సేవ చేయాలని డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి కొండపల్లి సహదేవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఎన్‌సీసీ కెడెట్లు, ఎన్‌జీసీ కో ఆర్డినేటర్ గుండేటి యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న వైస్ ఎంపీపీ రాజేందర్

దండేపల్లి: దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం తాళ్లపేటలో వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ అందజేశారు. తాళ్లపేట గ్రామానికి చెందిన తిరుపతికి 8వేలు, మల్లేశ్వరికి 10 వేలు, రజితకు 6వేలు మంజూరు య్యాయి. వీరంత గతంలో అనారోగ్యానికి గురై శాస్త్రచికిత్స చేయించుకోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం కోసం వారు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో వారికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, దయాకర్, రవి, మహేష్ శేఖర్, సందీప్, బానేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు మంచినీటి సరఫరాలో అంతరాయం



పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మంచిర్యాల టౌన్: జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల వంతెనవద్ద మిషన్ భగీరథ పనుల సందర్భంగా పైప్‌లైన్ పగిలి పోవడంతో రెండు రోజులపాటు మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మునిసిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు. పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా కాలేజ్ రోడ్, హైటెక్‌సిటీ రిజర్వాయర్ల పరిధిలోని ప్రాంతాలలో మంచినీటి సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

వర్గీకరణ జరిగే వరకు ఉద్యమం మరింత తీవ్రతరం

జన్నారం : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పూర్వపు రాజారాం అన్నారు. శుక్రవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలను, పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడి ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం పోరాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోబూచులాట ఆడుతూ దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, రాజకీయ లబ్ధి కోసం వర్గీకరణపై ప్రకటనలు చేస్తూ జారుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు కత్తెరపాక శ్రీనివాస్, గోపాల్, రాజు, రమేష్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థలు బంద్ చేయిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

అలరించిన గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ వేడుకలు

దండేపల్లి: దండేపల్లి మండలం పలు పాఠశాలలో గోకుల కృష్ణ గోపాల కృష్ణ వేడుకలు ఘనంగా జరిగాయి. ముత్యంపేటలో వాసవి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి జడ్పీటీసీ యశ్వంత్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, సహకార సంఘం చైర్మన్ గడ్డం శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

దండేపల్లి మండలం మ్యాదరిపేటలో సేజ్ పాఠశాలలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేజ్ పాఠశాల విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టికొట్టె కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, హెచ్ఎం శివరంజని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.





మంచిర్యాల ఉట్టి కొడుతున్న విద్యార్థులు, మ్యాదరిపేటలో వివిధ వేషాధారణలతో విద్యార్థులు

● మంచిర్యాల పట్టణంలో..

మంచిర్యాల టౌన్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్పీహెచ్‌వీ, శ్రీ ఉషోదయ హైస్కూళ్లలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేశధారణలో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఉట్టికొట్టే కార్యక్రమం ఆద్యంతం అలరించింది. సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు అవగతం చేసే ఉద్దేశంతోనే కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు పాఠశాలల యాజమాన్యాలు తెలిపాయి.

స్వచ్ఛ భారత్ వారోత్సవాలు ప్రారంభం

మంచిర్యాల టౌన్: స్వచ్ఛ భారత్ వారోత్సవాలను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా పాలనాధికారి కర్ణన్ ఆదేశాల మేరకు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. అంతకుముందు పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్రప్రభుత్వం జారీ చేసిన స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞను ఉపాధ్యాయులు విద్యార్థులచే చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్, స్వచ్ఛభారత్ జిల్లా సమన్వయకర్త లక్ష్మీ, గ్రీన్‌కోర్ జిల్లా కోఆర్డినేటర్ గుండేటి యోగేశ్వర్, ఉపాధ్యాయులు కొండ జనార్ధన్, మహేశ్, నాగరాజు, శ్రీనివాస్, సునీత, సరళ, ప్రమీల, వెంకట రమణ, కృష్ణస్వామి, ఎన్‌సీసీ అధికారి కొండపల్లి సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మంచిర్యాల టౌన్: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైద్రాబాద్ సంస్థానం 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి విమోచన పొందిందన్నారు. హైద్రాబాద్ సంస్థానంలో భాగంగా ఉండి విమోచన పొందిన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 17న ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం నిర్వహించకపోవడం సమంజసం కాదన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో తెలంగాణ ప్రజలు అగ్రభాగాన నిలిచారని, హైదరాబాద్ నిజాం, ప్రజల మనోభావాలకు భిన్నంగా వ్యవహరిస్తూ, అణగదొక్కే నిరంకుశ విధానాలను అవలంబించేవాడన్నారు. అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్ చొరవతో హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినాన్ని జరిపించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూసాల వెంకన్న, పట్టణ ఇంచార్జి ఎనగందుల కృష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధులు కర్ర శ్రీధర్, తులా ఆంజనేయులు, కామెర శారద, వైద్య శ్రీధర్, కోశాధికారి కొలిపాక విఘ్నేశ్వర్, నాయకులు తిరుపతిరెడ్డి, కుంటాల శంకర్, అమిరిశెట్టి మల్లేష్ తదితరులు ఉన్నారు.

హరితహారంపై కళాజాత

జన్నారం : ప్రతీ విద్యార్థి మొక్కలు నాటి కాపాడుకోవాలని తెలుపుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం కళాజాతా బృందంచే విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొక్క దాని విశిష్టతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాజాతా బృందం మురళి, లక్ష్మణ్, పోశం, శ్రీనివాస్, రమేష్, శ్రావణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, రాజ్‌కుమార్ ఉన్నారు.

హమాలీ సంఘం కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

మంచిర్యాల టౌన్: మంచిర్యాల పట్టణ హమాలీ సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం జరిగింది. సంఘం అధ్యక్షుడిగా చిట్యాల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఆటూరి కుమార్‌లు ఎన్నికకాగా మున్సిపల్ చైర్‌పర్సన్ వసుంధర వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారిగా హమాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు వంగల దయానంద్ వ్యవహరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొట్ల సత్యనారాయణ, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీపతి శ్రీనివాస్, వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు టీఎం సత్యం పాల్గొన్నారు.

వెల్డింగ్ అసోసియేషన్ కార్యవర్గం

మంచిర్యాల టౌన్: పట్టణంలోని వెల్డింగ్ యజమానుల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతల మహేష్, ప్రధాన కార్యదర్శిగా కొండు అంజయ్య, కోశాధికారిగా గర్శిక్ల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బట్టు హరిదాస్ ఎన్నికయ్యారు.

మిట్టపల్లిలో పశువైద్య శిబిరం

లక్సెట్టిపేట: మండలంలోని మిట్టపల్లిలో శుక్రవారం రంగపేట పశువైద్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించి పలు గొర్రెలకు చికిత్స చేశారు. ఈ సందర్భంగా గొర్రెలకు సోకే సొల్లు, లివర్ వ్యాధులపై యజమానులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అల్లం మొండయ్య, కోశాధికారి కొమురయ్య, వైద్య సిబ్బంది శ్రావణ్, నందకుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ

నెన్నెల: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నినాదాలు చేస్తూ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగించారు. అనంతరం స్థానిక బస్టాండ్‌లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి గ్రామ స్వచ్ఛత కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచు ఆస్మా మాట్లాడారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవని తెలిపారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రాహీం, హెచ్‌ఎం పద్మ, వార్డుసభ్యులు దురిశెట్టి రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

● కోటపల్లిలో...

కోటపల్లి : స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఆర్‌డీఓ వెంకటి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛభారత్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కోటపల్లిలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, గ్రామాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు మురికి కాలువల పూడిక తీత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచు కొట్టె సత్తమ్మ, ఎంపీడీఓ ఎంఏ అలీం, ఎంఈఓ జగన్, హెచ్‌ఎం వెంకటేశ్వర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

● జైపూర్‌లో...



జైపూర్ : పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం, స్వచ్ఛభారత్ నిర్మిద్దామని పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని ఇందారం, టేకుమట్లల్లో శుక్రవారం చేపట్టిన ర్యాలీలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామీణులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించడం కోసం మండల పరిషత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ర్యాలీ కొనసాగించారు. కార్యక్రమంలో టేకుమట్ల పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, వెంకటస్వామి, అంగన్‌వాడి కార్యకర్త సావిత్రి, సాక్షరభారత్ వీసీఓ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నెన్నెలలో...

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

జైపూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రం ద్వారా సేవలు పొందుతున్న గర్భిణులకు గంగిపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడి కార్యకర్త సరిత పౌష్టికాహారం అందజేశారు. ఈ మేరకు ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బంది, 'ఆశా'లతో కలిసి గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు.

ఏబీవీపీ పట్టణ కార్యవర్గం

మందమర్రి రూరల్: ఏబీవీపీ పట్టణ కమిటీని జిల్లా కన్వీనర్ బొలిశెట్టి అశ్విన్‌రెడ్డి, హాస్టల్ కన్వీనర్ దుర్గం వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకునూరి లక్ష్మి సాయి, ఉపాధ్యక్షులుగా సాయికృష్ణ శ్రీహర్ష, నగర కార్యదర్శులుగా మొగిళి అజయ్, సహాయ కార్యదర్శులుగా ప్రవీణ్, రాజశేఖర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శ్రావణ్, అభిషేక్, స్వామి, అజయ్, విద్యార్థి శక్తి ఇన్‌ఛార్జిగా వంశినాథ్, టెక్నికల్ సెల్ కన్వీనర్‌గా శ్రావణ్‌కుమార్, స్టడీ సెంటర్ ఇన్‌ఛార్జిగా క్రాంతి, మీడియ సెల్ కన్వీనర్‌గా సాయిచరణ్‌లను ఎన్నుకున్నారు.

నందులపల్లిలో క్రీడా పోటీలు

నెన్నెల: మండలంలోని నందులపల్లిలో సర్పంచు పంజాల సాగర్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వివిద అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొన్న ఎంఈవో శ్రీధర్‌స్వామి మాట్లాడుతూ గ్రామాల్లోని పిల్లల్లో క్రీడా సామర్థ్యం గుర్తించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. మారుమూల గ్రామాల్లో పోటీలను నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పంజాల సునీత, ఉపసర్పంచు రాజలింగు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మా ఉపాధిని దెబ్బ తీస్తున్నారు

● లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

మందమర్రి : స్థానికంగా ఉన్న తమ ఉపాధిని ఇతర ప్రాంతాలకు చెందిన ట్రాన్స్‌పోర్ట్ యజమానులు దెబ్బ తీస్తున్నారని మందమర్రి కోల్ బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అధ్యక్షులు కోటి లింగం, ప్రధాన కార్యదర్శి రమేశ్, కోశాధికారి మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా ఆయా గనుల నుంచి బొగ్గు రవాణ చేసుకుంటూ జీవిస్తున్నామని అన్నారు. కాగా మందమర్రిలోని శాంతిఖనిగనికి సంబంధించి బొగ్గు రవాణ చేసేందుకు అలార్ట్‌మెంట్ ఆర్డర్స్ వచ్చిన నేపథ్యంలో దీనిని తాండూర్ ఐబీ లారీ అసోసియేషన్ వారు శాంతిఖనిగని మాది అని చెబుతున్నారని తెలిపారు. కొద్ది సంవత్సరాలుగా శాంతిఖనిగని నుంచి బొగ్గు రవాణ తామే చేస్తున్నామన్నారు. పాత పద్ధతి ప్రకారం తమకే కేకే1 వే బ్రిడ్జీ వద్ద ఎల్‌ఎంసీలు ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో మందమర్రి డివిజన్ నుంచి లోడింగ్ లేక బెల్లంపల్లిలోని గోలేటి, ఖైరీగూడ, డోర్లీ నుంచి లోడింగ్ ఉన్నసమయంలో తాము ఐబీ అసోసియేషన్ వారి వద్దకు వెళ్లి మీ డివిజన్ పరిధిలో లోడింగ్ అయినాకనే మిగిలిన ఆర్డర్లు మాకు ఇవ్వాలని ప్రాధేయపడినట్టు తెలిపారు అయినప్పటికీ అవకాశం కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లారీలకే లోడింగ్ ఇచ్చారని మండిపడ్డారు. దీని వల్ల అప్పుడు తమకు తీరని నష్టం జరిగిందని చెప్పారు. ఈ విషయంపై మంచిర్యాల లారీ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ వారిని కూడా సంప్రదిస్తే ఎవరు డివిజన్ పరిధిలో వారే లోడింగ్ చేసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి సహాయం చేయలేమని చెప్పారని తెలిపారు. శాంతిఖని మైన్ తమ డివిజన్ పరిధిలో ఉంటే ఐబీ వారు ఎలా లోడింగ్ చేసుకుంటారని, న్యాయమైన డిమాండ్ కోసమే పోరాడుతున్నామని చెప్పారు. అప్పుల ఊబిలో కూరుకపోయిన తమ కుటుంబాల పరిస్థితిని మానవతా దృక్పథంతో అర్థం చేసుకోవాలని కోరారు. ఈ విషయంపై స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు. సమావేశంలో మందమర్రి కోల్‌బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఉపేందర్‌రావు, రషీదు, వీరయ్య, రఫీ, పోచం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోల్‌బెల్ట్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

వేతనాలు పెంచాలని డీఈఓకు తాత్కాలిక ఉపాధ్యాయుల వినతి

కోటపల్లి : ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు పెంచాలని కోరుతూ శుక్రవారం కోటపల్లిలోని మోడల్‌స్కూల్ తాత్కాలిక ఉపాధ్యాయులు డీఈఓ రవికాంత్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ తమకు నెలకు వేతనం రూ. 7,500 వేతనం మాత్రమే ఉందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ వేతనాలు పెంచాలని వారు కోరారు. ఈ సదర్భంగా డీఈఓ రవికాంత్ మాట్లాడుతూ వేతనాల పెంపు అంశం ప్రభుత్వం పరిధిలో ఉందన్నారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల, తాత్కాలిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగు యువత మండల అధ్యక్షుడిగా సురేందర్

నెన్నెల: తెలుగు యువత మండల అధ్యక్షుడిగా మెట్‌పల్లి గ్రామానికి చెందిన బోర్లకుంట్ల సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు రంగురా మాగౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా జంగల్‌పేట గ్రామానికి చెందిన అద్దరపల్లి సతీష్‌ను ఎన్నుకున్నారు. పార్టీని పటిష్ఠపరు చడానికి అహర్నిషలు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చింత మధూకర్, మహిళావిభాగం మండల అధ్యక్షురాలు రత్నం లలిత, నాయకులు కంకణాల మధూకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరుగు దొడ్ల నిర్మాణపు పనులు ప్రారంభం

జైపూర్ : మండల పరిధి నర్సింగాపూర్ (ఎస్)లో శుక్రవారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణపు పనులను ప్రారంభించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అదికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించామని చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం గ్రామస్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు వాటిని పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

మొక్కలతోనే మానవుల మనుగడ : సీఐ

మందమర్రి రూరల్: మొక్కలపైనే మానవుల మనుగడ ఆధారపడి ఉంటుందని పట్టణ సీఐ రాచందర్‌రావు అన్నారు. శుక్రవారం అమ్మ ఆదర్శ యూత్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఒర్రెగడ్డ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సీఐ రాంచందర్‌రావు మొక్కలు నాటారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై ప్రదీప్, అమ్మ ఆదర్శం సభ్యులు రవికుమార్, కిరణ్, సంతోష్, చారి, ప్రభాకర్, శ్రీనివాస్, శ్రీకాంత్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విప్ నల్లాల ఓదెలు నివాసంలో పూజలు

మందమర్రి : పట్టణంలోని రెండవ జోన్ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు నివాసంలో శుక్రవారం వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. వేదపండితుల చేత పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజలకు కాలనీ నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం మహిళలకు విప్ సతీమణి భాగ్యలక్ష్మి వాయినం అందజేశారు.



మొక్కులు చెల్లించుకుంటున్న విప్ దంపతులు

స్వచ్ఛభారత్‌కు కృషి చేయండి : డీఆర్‌డీఓ

చెన్నూర్: స్వచ్ఛభారత్‌కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఆర్‌డీఓ వెంకటి పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమములో భాగంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులచే పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమములో ఎంపీపీ మైదం కళావతి, ఎంపీడీఓ మల్లేష్, ఈజీఎస్ ఏపీఓ గంగాభవాని, మండల విద్యాధికారి రాధాక్రిష్ణమూర్థి, పలు పాఠశాలల హెచ్‌ఎంలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

చెన్నూర్ : పట్టణంలోని చాణక్య జూనియర్ కళాశాలలో శుక్రవారం బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు శెవ్వా సువర్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత రక్త నమూనా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కళాశాలలో సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులకు రక్తనమూనా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తాటికొండ సురేష్, తనుగుల రవి, పాతర్ల నాగరాజు, వినోద్, నవీన్, కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్, ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు శ్యాంసుందర్, పుప్పాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

విలేకరుల ఫోన్ నంబర్లు

బెల్లంపల్లి	9985402901	కాసిపేట	9550355123
బెల్లంపల్లి టౌన్	9949253601	కన్నెపల్లి	9951914139
బెల్లంపల్లి రూరల్	8106018543	నెన్నెల	9908152456
తాండూర్	8125895922	వేమనపల్లి	9603485580
భీమిని	9441139527		

బెల్లంపల్లిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి

● పలువురి నాయకుల డిమాండ్

బెల్లంపల్లి టౌన్ : బ్లెలంపల్లిలో ప్రభుత్వం మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని బులియన్ మర్చంట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చక్రపాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడీ అఫ్జల్ డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదిహేను ఏళ్ల క్రితం నాటి ప్రభుత్వం బ్లెలంపల్లికి మెడికల్ కశాలను మంజూరు చేసి పనులు చేపట్టిందన్నారు. అనంతరం పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడంతో పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి మెడికల్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడి ప్రాంతంలో కళాశాల ఏర్పాటు చేస్తే ఉమ్మడి జిల్లాలోని ఆసిఫాబాద్, చెన్నూర్, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్, నియోజకవర్గ ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇక్కడ వందలాది ఎకరాల ప్రభుత్వ భూ ములు, సింగరేణి సంస్థకు చెందిన 244 పడకల సామర్థ్యం గల ఏరియాసుపత్రి ఉందన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రికి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతి పత్రాలు పంపినట్లు వారు తెలిపారు. కళాశాల ఏర్పాటు విషయమై ఎమ్మెల్యే, ఎంపీ ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రితో చర్చించాలని వారు కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు మాదనబోయిన శంకర్ యాదవ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

తాండూర్ : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కాసిపేట క్రిష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే ఓట్లతో నాయకులకు తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు జిలకర శంకర్, సీనియర్ నాయకులు గణేష్, లక్ష్మణ్, రాజమల్లు, అశోక్, కుమార్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

'డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి'



మాట్లాడుతున్న యంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి కృష్ణ

బెల్లంపల్లి టౌన్ : అధికార పార్టీ నిర్వహించిన పోచంపాడ్ సభకు మంచిర్యాల డిపో నుంచి పెద్ద సంఖ్యలో బస్సులను పంపి ప్రయాణీకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన మేనేజర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, యంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. బస్సులు పెద్ద సంఖ్యలో పోచంపాడ్ పంపడంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు బస్సులు అందుబాటులో లేక తమ గమ్యాలకు వెళ్లలేని దుస్థితి నెలకొందని చెప్పారు. ఇందుకు బాధ్యులైన డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల యంసీపీఐ(యు) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో నాయకులు కుమార్, శ్రీనివాస్, ఆరెపల్లి రమేష్, సదానందం, భూపల్లి శ్రీనివాస్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

కాసిపేట : మండలంలోని సోమగూడెం లంబడాతండాలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు నీల రాంచందర్ మాట్లాడుతూ గాంధీ జయంతి నాటికి ప్రతి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షకాలంలో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్‌హై, స్థాని క నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

జైపూర్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం మండల కేంద్రంలో కళాజాతా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సుందిళ్ల రాజన్న ఆధ్వర్యంలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ. షాధీముబారక్, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు తదితర పథకాల అమలు తీరును ఆటా పాటల ద్వారా వివరించారు. అర్హులైన వారందరికి ఆసరా పింఛన్లు పంపిణీ చేయడంతో పాటు నిరుపేదల వివాహాది ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాధీముభారక్ పథకాల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందిస్తోందని తెలియపరిచారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు భీమిని రాజయ్య, కళాకారులు సోమశేఖర్, చింతం రాజమల్లు. సల్లూరి సత్యనారాయణ, కొప్పర్తి రవీందర్ పాల్గొన్నారు.



కళాజాతా నిర్వహిస్తున్న కళాకారులు

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : చైర్‌పర్సన్



టేకుల బస్తీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సునీతారాణి

బెల్లంపల్లి బౌన్ : బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల కృషిచేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతారాణి తెలిపారు. శుక్రవారం 32వ వార్డు టేకుల బస్తీలో రూ. 2 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పురపాల శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నామని చెప్పారు. 32వ వార్డులో రోడ్లతో పాటు మురికి కాలువల నిర్మాణానికి కౌన్సిలర్ దెబ్బేటి సుజాత ప్రతిపాధనలు పంపించారని తెలిపారు. ఈ వార్డులో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దెబ్బేటి సుజాత, శ్రీనివాస్, రామన్న, నాయకులు రమేష్, పసుల మహేష్‌కుమార్, ధర్మేందర్ పాల్గొన్నారు.

'కౌన్సిలర్‌ను అవమానపరిచిన అధికారిని

ఆర్‌జేడీకి సరెండర్ చేయాలి'

బెల్లంపల్లి టౌన్ : పదో వార్డు కౌన్సిలర్ తాళ్లపెల్లి లక్ష్మిని అవమానపరిచిన శానిటరి ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యను వెంటనే ఆర్‌జేడీకి సరెండర్ చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ డీలర్ కటకం సతీష్, టీడీపీ ఫ్లోర్ లీడర్ అల్లం మధుసూదన్, కౌన్సిలర్లు ఎస్‌కే యూసుఫ్, పత్తి పాక రాజుకుమార్, బత్తుల సుదర్శన్, చిట్యాల మధు, సుజాత , తాండ్ర శ్రవంతి, లావణ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత నెల 20న పారిశుధ్య పనుల విషయమై కౌన్సిలర్ లక్ష్మి శానిటరి ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యకు ఫోన్ చేయగా దూషించాడని చెప్పారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సునితారాణికి కమిషనర్ మల్లారెడ్డికి 27 మంది కౌన్సిలర్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారని తెలిపారు. నేటికి ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. మహిళా కౌన్సిలర్‌ను దూషించి అవమానపరిచి కిష్టయ్యను మహిళా చైర్మన్ అయిన సునితారాణి సమర్థించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా శానిటరి ఇన్‌స్పెక్టర్‌ను ప్రభుత్వానిక సరెండర్ చేయకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడుతామని, ఇందుకు చైర్‌పర్సన్ బాధ్యత వ వాం చాలని వారు హెచ్చరించారు. సమావేశంలో కౌన్సిలర్లు వాసు, సముద్రాల శ్రీనివాస్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

తాండూర్ : ఇంటింటా మరుగుదొడ్డిని నిర్మించుకొని పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని జడ్పీటీసీ సురేష్ బాబు, ఎంపీపీ మాసాడి శ్రీదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుంచి అధికారులు, విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మించుకునే వారికి ప్రభుత్వం రూ.12,000 అందిస్తోందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకొని మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామచంద్రయ్య, ఎంపీడీవో లక్ష్మినారాయణ, ఎంఈఓ ప్రభాకర్, అధికారులు వేణు, శ్రీదేవి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

వందశాతం మరుగుదొడ్లు నిర్మించిన

పట్టణంగా బెల్లంపల్లి

● కమిషనర్ మల్లారెడ్డి



మాట్లాడుతున్న కమిషనర్ మల్లారెడ్డి

బెల్లంపల్లి టౌన్: వందశాతం మరుగుదొడ్లు నిర్మించిన పట్టణంగా బెల్లంపల్లి ఎంపిక అయిందని మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణంలో సుమారు 14 వేల నివాస గృహాలు ఉన్నాయని చెప్పారు. వాటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని నివాస గృహాలు 1427 ఉండేవన్నారు. కాగా ప్రజల సహకారంతో పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను నిర్మించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం ఓడీఎఫ్ సాధిస్తే కోట్లాది రూపాయలను మం జూరు చేస్తామని ఆదేశించిందన్నారు. దీంతో మహిళా స్వశక్తి సంఘాలు టీఎల్ఎఫ్ ఎస్ఎస్‌జీల సహకారంతో పట్టణంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని ఆయన తెలిపారు. వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసిన పట్టణంగా బ్లెలంపల్లి ఎంపికైందని, ఈ మేరకు మున్సిపల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో సుమారు 15కోట్ల రూపాయలు బెల్లంపల్లికి మంజూరవుతాయని, ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు.

'మొక్కలను సంరక్షించాలి'

కాసిపేట: మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని కాసిపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి అన్నారు. శుక్రవారం కాలేజీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.




కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

● ఊట్నూర్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి ● గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్

దండేపల్లి: గిరిజనులకు రాష్ట్రంలో 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం దండేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 12 శాతం వరకు రిజర్వేషన్ పెంచుతామని సీఎం హామీ ఇచ్చి ఇప్పటి వరకు రిజర్వేషన్ పెంచలేదన్నారు. గిరిజనులను టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ శాతాను పెంచిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం గతంలో ఆదిలాబాద్ జిల్లా కాకుండా వరంగల్‌కు గిరిజన విశ్వవిద్యాలయం తరలించడం భావ్యంకాదన్నారు. వెంటనే ఊట్నూర్‌కు గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల, ఆశ్రమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు.



దండేపల్లిలో మాట్లాడుతున్న ఇంథల్ రాథోడ్

ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్టం పకట్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో ఫీజ్ నియంత్రణ చట్టంను ప్రభుత్వం అమలు చేసి కట్టడి చేయాలన్నారు. గిరిజనుల సమస్యలను, గిరిజన విద్యార్థి సమస్యలను పట్టించుకోకపోతే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు దేవేందర్‌నాయక్, మహేష్‌నాయక్, తిరుపతి, వెంకటేష్, చంద్రశేఖర్‌నాయక్, రాహుల్, రమేష్, గణేష్, నవీన్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

గుణాత్మక విద్యను అందించాలి

● డీఈవో రవికాంత్‌రావు

కోటపల్లి: పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు గుణాత్మక విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి రవికాంత్‌రావు అన్నారు. శుక్రవారం కోటపల్లిలోని ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల కనీస సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం అమలవుతున్న త్రీ ఆర్ఎస్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్ని పాఠశాలల్లోని అందరు ఉపాధ్యాయులు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి పలు సూచనలు



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవికాంత్

చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జగన్, పాఠశాలల హెచ్ఎంఎస్‌లు వెంకటేశ్వర్‌రావు, వసంత పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు సన్మానం

జన్నారం: మండలంలోని ఉత్తమ రైతులకు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంకులో మేనేజర్ జయప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రతీ సంవత్సరం పంట రుణాలు తీసుకుంటూ కట్టే వారిని గుర్తించి సన్మానిస్తున్నామని పేర్కొన్నారు.

అదేవిధంగా బ్యాంకు ద్వారా ఎంతో మంది రైతాంగానికి రుణాలు అందించి సేవలందిస్తున్నామని తెలిపారు. ప్రతీ రైతు రుణాలు పొంది అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి'

నస్పూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి పేర్కొన్నారు. నస్పూర్ మండల పీఆర్‌టీయూ కార్యనిర్వాహక వర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఏకీకృత సర్వీస్ నిబంధనలు అమలు చేయించి అర్హత గల ప్రతీ ఉపాధ్యాయునికి పదోన్నతులను ఇప్పించుటకు యూనియన్ కృషి చేస్తుందన్నారు. పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఏకీకృత సర్వీస్ నిబంధనలను రాష్ట్రపతి ఆమోదాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వానికి, రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. నూతన పీఆర్‌సీకి ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని, సీపీఎస్ రద్దు కోసం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని తీర్మానించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయుటకు కనీస వసతుల కల్పన వెంటనే పూర్తి చేయాలన్నారు. విద్యాశాఖను నాన్ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌లుగా పరిగణించి విద్యాసంవత్సరం మధ్యలో ఇచ్చే శిక్షణ తరగతులన్నింటిని వేసవి సెలవుల్లో నిర్వహించాలనే తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశానికి నస్పూర్ మండల అధ్యక్షులు రాసపల్లి రవి అధ్యక్షత వహించగా రాష్ట్ర బాధ్యులు భారతి, ఎస్ రవికాంత్, రాజేషంగౌడ్, రాజయ్య, రాజన్న, కిరణ్, మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి

18న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

మంచిర్యాల టౌన్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 18న ఆదిలాబాద్‌లోని ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పరిషత్ కార్యాలయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జితేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ శోభా సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన ఉదయం 10. 30 గంటలకు సమావేశం ఏర్పాటు చేస్తుండగా రాష్ట్ర మంత్రులు జోగు రామన్న, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితోపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, మండల ప్రజా పరిషత్‌ల అధ్యక్షులు సకాలంలో హాజరుకానున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన అధికారులు, తమ శాఖల సమాచారంతో రావాలన్నారు.

తైక్వాండో పోటీల్లో మంచిర్యాల జిల్లా విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి టౌన్: ఈ నెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఢిల్లీ రాష్ట్రంలోని ఆగ్రాలో గల ఎస్టీ ఆండ్రోస్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన జాతీయ తైక్వాండో పోటీల్లో పాల్గొన్న మంచిర్యాల జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు జిల్లా తైక్వాండో టెక్నికల్ కమిటీ చైర్మన్ మాస్టర్ జిల్లపల్లి వెంకటస్వామి బెల్లంపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన లక్కీ శ్రీగణేష్, మంచిర్యాల పట్టణానికి చెందిన ఎం సుజిత్‌లు ఈ పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారని, ఇది ఎంతో గర్వకారణం అన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జి అరవిందరెడ్డి, కార్యదర్శి పి రఘునాథరెడ్డిల



తైక్వాండో పోటీల్లో గెలుపొందిన శ్రీగణేష్, సుజిత్‌లు

సహకారంతో ఈ ఇద్దరు విద్యార్థులు పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు.

బదిలీలను నిలిపివేయాలని వినతి

యైటింక్లయిన్‌కాలనీ: హెచ్‌ఎంఎస్ నాయకుల అక్రమ బదిలీలను నిలిపివేయాలని శుక్రవారం ఓసీపీ-3లో జాతీయ సంఘాల నాయకులు మేనేజర్‌కు వినతి పత్రన్ని అందజేశారు. ఎటువంటి కారణాలు లేకుండా ఆర్జీ-1,2 ఏరియాల నుంచి ముగ్గురు నాయకులను బదిలీ చేయడం సరికాదని జాతీయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో హెచ్‌ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు రామయ్య, గోపాల్‌రెడ్డి, సోమయాజులు, ఉల్లి మొగిలి, నసీమొద్దీన్‌ఖాన్, రాజేషం పాల్గొన్నారు.

పవర్‌ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తిపై సమీక్ష

జైపూర్ : పెగడపల్లి సింగరేణి విద్యుత్ ప్లాంట్ ద్వార సాధిస్తున్న విద్యుత్ ఉత్పత్తి తీరును డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రవీణ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ ప్లాంట్‌ను సంధర్శించిన ఆయన అధికారులతో ఏర్పాటు చేసిన సమిక్షా సమావేశంలో ప్లాంట్ నిర్వాహణ తీరు, సాధిస్తున్న విద్యుత్ ఉత్పత్తి తదితర విషయాలపై చర్చించారు. దీనికి ముందు పవర్‌ప్లాంట్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్లాంట్ ఎగ్జిగ్యూటీవ్ డైరెక్టర్ సంజయ్‌కుమార్ సూర్, ప్లాంట్ జనరల్ మేనేజర్ రాజేశ్‌లతో కలిసి మొక్కలు నాటారు. పవర్‌ప్లాంట్‌ను సంధర్శించిన ప్రవీణ్‌కుమార్‌కు ప్లాంట్ అధికారులు సాధరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ డీజీఎం సివిల్ సీహెచ్ రమేశ్‌బాబు, డీజీఎం పర్సనల్ సాయి కృష్ణ, స్టాగ్ కంపెనీ తరపున ఎస్ఎస్ జాదవ్, ప్లాంట్ మేనేజర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రియాజ్ అహ్మద్ అరెస్టు: విడుదల

గోదావరిఖని: హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌ను గురువారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సింగరేణి సమ్మె సందర్భంలో తమను చంపుతానని బెదిరిస్తున్నాడని టీబీజీకేఎస్ ఆర్‌జీ-1 ఎలక్షన్ కమిటీ సభ్యుడు పెంచాల తిరుపతి 25.06.2017న ఇచ్చిన ఫిర్యాదుపై నమోదు చేసిన కేసులో రియాజ్‌ను అరెస్టు చూపారు. ఐపీసీ 506సెక్షన్ కింద రియాజ్ అహ్మద్‌ను అరెస్టు చేసి స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. ఈ కేసులో వన్‌టౌన్ పోలీసులు కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారు. పెంచాల తిరుపతి, సికాస సానుభూతిపరుడిగా రియాజ్ అహ్మద్ వ్యవహరిస్తూ కార్మిక సంఘాల నాయకులను బెదిరిస్తున్నాడని రెండు మాసాల క్రితం ఫిర్యాదు చేశాడు. రెండు మాసాల తరువాత రియాజ్ అరెస్టుపై సింగరేణిలో చర్చ జరుగుతున్నది.

కొనసాగుతున్న హెచ్‌ఎంఎస్ నిరసనలు



కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెడుతున్న యాదగిరి సత్తయ్య

గోదావరిఖని: యాజమాన్యం అక్రమ బదిలీలను ఖండిస్తూ హెచ్‌ఎంఎస్ చేపట్టిన నిరసనలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆర్‌జీ-1 జీడీకే 2వ గనిపై యూనియన్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ న్యాయం చేయాలని ప్రశ్నించడం నేరమా అని ప్రశ్నించారు. నిరసనలో రామస్వామి, ఎన్ గంగారాం, కోటయ్య, రాజేషం, సురేష్‌బాబు, గౌరయ్య, రాంబాబు, మల్లయ్య, కే శ్రీనివాస్, రాజేషం పాల్గొన్నారు.

కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్చకుండా ఎన్నికలా.?

● సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నర్సింహరావు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్చకుండా, వారసత్వం అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్లడం ఏమిటని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి, బొగ్గుగని కార్మికుల 10వ వేతన కమిటి సభ్యుడు మంద నర్సింహరావు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. సింగరేణిలో ఒక ఓటు రెండు గుర్తింపులు(ఏరియా ప్రాతినిధ్యం మరియు సింగరేణి వ్యాప్త ప్రాతినిధ్యం)ఇవ్వడం సరైంది కాదని రెండు గుర్తింపులకు రెండు ఓట్లు ఉండాలని, పిట్ మీటింగ్‌లు పెట్టుకునే అవకాశం ఉండాలని కోరుతూ గత సంవత్సర కాలంగా 17 కార్మిక సంఘాలలో 15 సంఘాలు కోల్ ఇండియా మరియు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ వద్ద నాలుగుసార్లు జరిగిన చర్చల్లో చెప్పినప్పటికి ఆ విషయాలను పట్టించుకోకుండా ఎన్నికల తేదీని నిర్ణయించడం కోసం ఈ నెల 14న డిప్యూటీ సీఎల్‌సీ సమావేశం పెట్టారన్నారు. వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి సింగరేణిలో సర్క్యులర్‌లు ఇచ్చి అమలు చేయకుండా ఎన్నికలు కావాలని అడగడం ఎవరికోసమని ఆయన అన్నారు. ఇప్పటికైనా సింగరేణి కార్మికులు ఆలోచించాలని, కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మారిస్తేనే కార్మికులకు మేలు జరుగుతుందని, వారసత్వ ఉద్యోగాలు ఎన్నికల ముందు సాధ్యం కాకపోతే ఆటకెక్కడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

లాభాల్లో 30శాతం వాటా చెల్లించాలి

● ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య



డోర్లి-1 గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సీతారామయ్య

రెబ్బెన: సింగరేణి కార్మికులకు లాభాల్లో 30శాతం వాటా చెల్లించాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా డోర్లి-1 ఓపెన్‌కాస్ట్‌పై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. వార్షిక సంవత్సరం ముగిసి అయిదు నెలలు కావస్తున్నప్పటికీ యాజమాన్యం సంస్థ లాభాలను ప్రకటించడం లేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, టీబీజీకేఎస్ నాయకులు సంస్థ వార్షిక లాభాలను, అందులో కార్మికుల వాటాగా 30శాతం చెల్లించేలా కృషి చేయాలన్నారు. నాలుగు సంవత్సరాలుగా గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ కార్మికులకు చేసింంది ఏమి లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా టీబీజీకేఎస్ నాయకులు పైరవీలతో బదిలీల ప్రక్రియ చేపట్టి లక్షల రూపాయలు దండుకున్నారన్నారు. యాజమాన్యం టీబీజీకేఎస్ నాయకులకు వత్తాసు పలకకుండా సీనియారిటీ ప్రాతిపాదికన కౌన్సెలింగ్ ద్వారా బదిలీలను చేపట్టాలన్నారు. వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణలో టీబీజీకేఎస్ అనాలోచిత నిర్ణయాల మూలంగానే కోర్టులో చుక్కెదురైందని అన్నారు. టీబీజీకేఎస్ నాయకులు ఒంటెద్దు పోకడతో వారసత్వ ఉద్యోగ హక్కును సాధిస్తామని కార్మికులను మోసగించడం జరుగుతోందన్నారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ సూచనల మేరకు వారసత్వ ఉద్యోగాలను ఇచ్చే అవకాశం ఉన్న ప్పటికీ టీబీజీకేఎస్ నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. సొంత ఇంటి పథకానికి గత అయిదు సంవత్సరాలుగా భ్రష్టు పట్టిందన్నారు. ఎన్నికలు సమీపించిన తరుణంలో టీబీజీకేఎస్ నాయకులకు సొంత ఇంటి పథకం గుర్తుకు రావడం ఆశ్చర్యకరం అన్నారు.

వేజ్‌బోర్డులో సభ్యత్వం లేని టీబీజీకేఎస్ నాయకులు గనులపై వేజ్‌బోర్డు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పదో వేజ్‌బోర్డులో గతంలో కంటే మెరుగైన ఒప్పందాలను తప్పని సరిగా తీసుకువస్తామన్నా రు. రానున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో కార్మికులు తమ హక్కుల సాధనకు పోరాడే చరిత్రగల సంఘాన్ని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి ఇన్‌చార్జి చిప్ప నర్సయ్య, ప్రధానకార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బి.మొగిళి, ఫిట్ సెక్రెటరీలు నర్సింహారావ్, మధన్‌మోహన్, శ్రీనివాస్, జగ్గయ్య, క్రిష్టమోహన్, ఆనంద్, శేషు, ఉపేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జమెదార్ పదోన్నతులకు యాజమాన్యం అంగీకారం

● టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్



వెంకట్రావ్

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్‌లో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న 70సెక్యూరిటీ విభాగం జమెదార్ పదోన్నతులు వెంటనే మంజూరు చేయడానికి యాజమాన్యం అంగీకరించిందని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. జమెదార్ ప్రమోషన్లను అర్హత గల సెక్యూరిటీ గార్డులకు వెంటనే ఇవ్వాలని తాము డైరెక్టర్(పా), సీఎండీని కలిసి చర్చించామన్నారు. జమెదార్ల ప్రమోషన్లు ఇవ్వడానికి సీఎండీ అంగీకరించారని, త్వరలోనే ఉత్తర్వులు జారీ అవుతాయని తెలిపారు. త్వరలోనే సొంతింటి పథకం, మెరుగైన క్యాడర్ స్కీంను అన్ని క్యాటగిరి కార్మికులకు సాధించి పెడుతామని పేర్కొన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, కేంద్ర కమిటి నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, బంటు సారయ్య, కాశీరావు, మల్లారెడ్డి, వీరభద్రయ్య, మహిపాల్‌రెడ్డి, అశోక్, పానుగంటి సత్తయ్య, బండి రమేష్, నెల్కి మల్లేష్, విజయ్, పోశెట్టి, చంద్రయ్యలు పాల్గొన్నారు.

ఎస్సార్పీ-3గనిలో ఎస్ఎల్‌పీ ఆర్డర్ల అందజేత

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-3, 3ఏగనిలో పని చేస్తూ సర్వీస్ లింక్‌డ్ అప్ గ్రేడేషన్ ప్రమోషన్లు(ఎస్ఎల్‌పీ)ఉత్తర్వులను శుక్రవారం జీఎం సుభాని కార్మికులకు అందజేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రమోషన్ల లేటర్లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ కంపెనీ ఇచ్చిన హామీ మేరకు ఈ ఉత్తర్వులు జనవరి 1నుంచి అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్ఓటుజీఎం సత్యనారాయణ, ఏజెంట్ విజయభాస్కర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, గని మేనేజర్ రమేష్, ఫిట్ కార్యదర్శి గోపు రాజయ్య, డివిజన్ నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ కోర్సుల అభ్యర్థులకు రాత పరీక్షలు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని 2016-17 సంవత్సరానికి వృత్తి శిక్షణ కోర్సుల్లో సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కార్మికుల పిల్లలకు శుక్రవారం ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను సేవా సమితి అధ్యక్షురాలు, జీఎం సతీమణి ఆస్మాసుభాని అభ్యర్థులకు ప్రశ్న పత్రాలు అందజేసి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, డీవైపీఎం ఆజ్మీర తుకారాం, సేవా సమితి కోఆర్డినేటర్ శివకుమార్, సేవా ప్రతినిధులు కొట్టె జ్యోతి, సునిత, తిరుమల, పీఆర్‌పే సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఓపెన్‌కాస్ట్ సర్వేను అడ్డుకున్న ఇందారం గ్రామస్థులు



సర్వే అధికారులతో మాట్లాడుతున్న ఓసీ వ్యతిరేక కమిటీ సభ్యులు

జైపూర్ : ఓపెన్‌కాస్ట్ సర్వేను ఇందారం గ్రామస్థులు జేఏసీ నాయకులతో కలిసి అడ్డుకున్నారు. ఓపన్‌కాస్ట్ గని ప్రతిపాదిత ప్రాంతంలో గల విద్యుత్ లైన్‌లో మార్పులు చేర్పులు చేయదలిచిన సింగరేణి యాజమాన్యం సదరు భూముల్లో సర్వే పనులకు సిద్ధపడటంతో గ్రామస్థులు అడ్డుకున్నారు. ఇందారం ఓపన్‌కాస్ట్ గని ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోవడం కుదురదని వ్యతిరేక కమిటి సభ్యులు పేర్కొంటున్నారు. ప్రాణాలు అడ్డుపెట్టయినా ఓసీని అడ్డుకుంటామని జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఫయాజ్ పేర్కొన్నారు. ఇందారం ఓసీకి వ్యతిరేకంగా జేఏసీ పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తుండగా విద్యావంతుల వేధిక, తెలంగాణ రైతు జేఏసీ కలిసి పోరాడటానికి ముందుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మండలానికి వచ్చిన జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఓసీ వ్యతిరేకంగా పోరాటం చేయనున్నట్లు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వం ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా ఇక్కడ ఓసీ ఏర్పాటుకు తీర్మానించిందని ఆరోపించారు. ఇందారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ వేధిక మీదుగా నూటికి నూరు శాతం వ్యతిరేకతను వెల్లడించినప్పటికీ ప్రభుత్వం మాత్రం ప్రజాభిప్రాయానికి మద్దతు ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి సర్వే అధికారులను అడ్డుకున్నవారిలో ఓసీ వ్యతిరేక కమిటి నాయకులు పెద్దపల్లి రమేశ్, తొగరి శ్రీనివాస్, ఎండీ జైనోద్దీన్‌తో పాటు గ్రామస్థులు ఉన్నారు.

'సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై రాజీలేదు'



పవిత్రన్‌కుమార్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఖర్చుకు వెనుకాడేది లేదని పరిసరాల అభివృది కోసం సింగరేణి యాజమాన్యం ఈ సంవత్సరం రూ. 20 కోట్లు ఖర్చు చేస్తున్నదని సింగరేణి డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ వెల్ఫేర్ మరియు ఫైనాన్స్ జె పవిత్రన్‌కుమార్ అన్నారు.

ఆంధ్రజ్యోతితో ఆయన ప్రత్యేకంగా శుక్రవారం ఇక్కడ మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం గత సంవత్సరం కూడా రూ. 20 కోట్లకు పైగానే సీఎస్ఆర్ నిధుల (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద ఖర్చు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వంచే దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన జీఎస్‌టీ పన్ను విధానం అమలుపర్చడంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగరేణిలోని ఫైనాన్స్ పర్చేస్, స్టోర్స్, సివిల్‌కు సంబంధించిన అధికారులకు, ఇతర సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు.

జీఎస్‌టీ అమలు చేయడంలో సింగరేణి అన్ని సంస్థలకంటే ముందుందని పేర్కొన్నారు. సింగరేణిలో ఇప్పటికే హరితహారం కార్యక్రమంలో భాగంగా రెండు విడతల్లో భారీగా మొక్కలను నాటామన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని సింగరేణి ఏరియాల్లో భారీగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సింగరేణిలో నాటిన ప్రతీ మొక్కను రక్షించుకునే దిశలో యాజమాన్యం ముందుకు పోతుందన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతూనే ఉందని, పర్యావరణ పరిరక్షణలో సింగరేణి ముందుందని ఆయన పేర్కొన్నారు.

ఎంఎస్ఎఫ్ విద్యా సంస్థల బంద్ విజయవంతం



మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తరగతులు బహిష్కరిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

మంచిర్యాల టౌన్: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ మంచిర్యాలలో విజయవంతం అయింది. ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతివ్వగా ప్రభుత్వ విద్యాలయాలను ఎంఎస్ఎఫ్ నాయకులు బలవంతంగా తరగతులు బహిష్కరిండంద్వారా బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి చెన్నూరి సమ్మయ్య మట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 వసంతాలు గడిచినా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల నెరవేరలేదన్నారు. దళితుల్లో వెనుకబడ్డ కులాలకు రిజర్వేషన్ కల్పించి, వారికి రాజ్యాంగ ఫలాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మాదిగ ఉప కులాలకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు నంద కిషక్షర్, సత్యం, శేకర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికల్లోపు వారసత్వ ప్రకటన చేయాలి



మాట్లాడుతున్న మిట్ట సూర్యనారాయణ

మందమర్రి రూరల్: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు ముందే టీబీజీకేఎస్ వారసత్వ ప్రకటన చేయాలని ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వారసత్వ ఉద్యోగాల కోసం జాతీయ సంఘాలు సమ్మె చేస్తే యాజ మాన్యం, గుర్తింపుసంఘం కుమ్మక్కై సమ్మెను విచ్ఛిన్నం చేశాయని పేర్కొన్నారు. సమ్మెను విరమిస్తే వీఆర్ఎస్ ఇస్తామని చెప్పిన గుర్తింపు సంఘం యాజమాన్యం ఇప్పటి కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగాల కోసమే టీబీజీకేఎస్‌లోకి వెళ్తున్నానని చెప్పిన వెంకట్రావ్ ఇప్పుడు కార్మికులకు ఏం సమాదానం చెబుతారని విమర్శించారు. కార్మిక సంఘాల ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించుకోవాలనే ఉద్దేశంతోనే చట్టభద్రత లేని వీఆర్ఎస్ సర్క్యూలర్‌ను జారీ చేశాయని ఇది కార్మికులను వంచించడమేనని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు దేశ సైనికులతో సమానమని పొగిడిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వారసత్వం విషయంలో మాట్లాడకపోవడం బాధకరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కేంద్ర కార్యధర్శి పీ వెంకటస్వామి, భూమయ్య, బిక్షపతి, మల్లేష్, మల్లారెడ్డి, జీడి బాపు, గోపి, మల్లయ్య, కుమారస్వామి, బాపు, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోదండరామ్ అరెస్టు అప్రజాస్వామికం

మంచిర్యాల టౌన్: కోదండరామ్, జేఏసీ నాయకులను బిక్కనూరు పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టీజేఏసీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం మంచిర్యాలలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్య ఆకాంక్షల సాధనకై జరుగుతున్న అమరుల స్ఫూర్తి యాత్రలో భాగంగా కామారెడ్డి జిల్లా పర్యటనకు వెళ్లిన ప్రొఫెసర్ కోదండరామ్ అరెస్టును వారు ప్రజాస్వామ్య హత్యగా అభివర్ణించారు.

పోలీసుల అనుమతితో జరుగుతున్న యాత్రను తిరిగి పోలీసులే అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కామారెడ్డిలో సమావేశ వేధికను అధికార పార్టీ కార్యకర్తలు కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా చైర్మన్ బి బాబన్న, జిల్లా కన్వీనర్ పోడేటి సంజీవ్, కో కన్వీనర్ కొమ్ము అశోక్‌యాదవ్, తదతరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జిలే దిక్కు...

- ● డీఆర్వో, జేసీ, ఆర్డీవో పోస్టులు ఖాళీ
- ● కలెక్టర్‌కు ఊట్నూర్ ఐటీడీఏ అధికారిగా అదనపు బాధ్యతలు

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

మంచిర్యాల జిల్లాను అధికారుల కొరత పట్టి పీడిస్తున్నది. డీఆర్వో, జేసీ, మంచిర్యాల ఆర్డీవో లాంటి ప్రధాన పోస్టుల్లో రెగ్యులర్ అధికారులు లేరు. ప్రధాన శాఖల్లో ఇన్‌చార్జి అధికారుల పాలన కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ కూడా ఊట్నూర్ ఐటీడీఏ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన విధి నిర్వహణలో భాగంగా ఉట్నూర్‌కు కూడా వెళ్లి వస్తుంటారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక ఇన్‌చార్జి డీఆర్వోగా కొనసాగుతున్నారు. మరోవైపు మైనార్టీ జిల్లా సంక్షేమ అధికారిగా ఉన్న శ్యామలాదేవి మంచిర్యాల ఆర్డీవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల్లో తహసీల్దార్లందరూ ఉన్నప్పటికీ జిల్లా కేంద్రంలో మాత్రం అధికారుల కొరత తీవ్రంగా ఉంది. పశు సంవర్ధక శాఖకు అధికారి లేడు. ఇది కూడా ఇన్‌చార్జి పాలనలోనే కొనసాగుతోంది. ఫుడ్ ఇన్స్‌పెక్టర్, డ్రగ్స్ కంట్రోలర్ లేడు. ఫ్యాక్టరీల బాయిలర్ జిల్లా అధికారి లేరు. ఎక్సైజ్ అధికారి కూడా లేరు. ఇది కూడా ఇన్‌చార్జి పాలనలోనే కొనసాగుతోంది. జిల్లా పర్యాటక అధికారి లేరు.

● కలెక్టరేట్‌లోనూ సిబ్బంది కొరత

కలెక్టర్ ప్రొటోకాల్ సూపరింటెండెంట్ లేరు. కార్యాలయంలో ముగ్గురు సీనియర్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం ఇంచార్జిలతోనే పాలన కొనసాగుతుందని పేర్కొనవచ్చు.

జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఇంకా స్థలం నిర్ణయం కాలేదు. కొన్ని జిల్లాలలో స్థల నిర్ణయం జరిగి టెండర్ల ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ మంచిర్యాల జిల్లాలో మాత్రం ఆ పరిస్థితి లేదు. జిల్లా ఏర్పడి 10 నెలలు కావస్తున్నప్పటికీ 18 మండలాలకు దిక్కుగా ఉన్నటువంటి ఏరియా ఆసుపత్రి అప్‌గ్రేడ్ కాలేదు. వైద్య సిబ్బంది, వైద్య నిపుణుల కొరత కూడా తీవ్రంగా ఉంది. ఇటీవలనే ఔట్ సోర్సింగ్ కింద కొంత మంది వైద్య నిపుణులను నియమించడం జరిగింది. కొత్త మండలాల్లో సిబ్బందిని నియమించాల్సి ఉంది. ఈ విషయంలోనూ ఇంకా ఎలాంటి నిర్ణయం జరగలేదు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి పక్కా భవనాల కోసం ఇంకా ఎలాంటి నిర్ణయం జరగలేదు. అధికారులు ఎక్కువ శాతం ఇన్‌చార్జిలే కావడం వల్ల పాలనకు సంబంధించిన ఇబ్బందులు తీవ్రంగా ఉంటున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని ర్యాలీ



లక్షెట్టిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ సమితి

లక్షెట్టి పేట: పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయకులనే వాడాలని పర్యావరణ పరిరక్షణ సమితి కోరింది. శుక్రవారం ఈ మేరకు లక్షెట్టిపేట పట్టణంలో విద్యార్థులచే అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరిక్షణ సమితి జిల్లా అధ్యక్షులు గోళ్ల రాజమల్లు మాట్లాడుతూ ఫాల్టర్ అండ్ ప్లారీస్ విగ్రహాలను వాడి గోదావరిలో నిమజ్జనం చేయడం వలన మంచినీరు కలిషితమైపోతుందని తద్వారా అనేక వ్యాదులు సోకే ప్రమాదమున్నదన్నారు. గోదావరి నీటితో పండించే పంటలకు సైతం రోగాలు సోకే అవకాశం వుంటుందన్నారు. అందు కోసం రంగుల విగ్రహాలను వాడకుండా మట్టితో చేసిన విగ్రహాలను వాడడం ఎంతో శ్రేష్టమైనదిగా అబివర్ణించారు. పట్టణంలోని ఆర్‌కే పాఠశాల నుండి ప్రారంభమైన విద్యార్థుల అవగాహన ర్యాలి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిది సత్యానారయణ, గౌరవ అధ్యక్షులు ఆనందరావ్, పాఠశాల ప్రిన్సిపాల్ కమలాకర్, ఉపాద్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మొక్కలను సంరక్షంచాలి'

దండేపల్లి: హరితహారంలో నాటిన మొక్కలను ప్రతి ఒకరు సంరక్షంచే భాద్యత తీసుకోవాలని తాళ్లపేట ఎఫ్ఆర్వో దేవిదాస్, సర్పంచులు ఇప్ప భూమయ్య, రేణి యశోధలు అన్నారు. దండేపల్లి మండలం నాగసముద్రం ఇంటింటా తిరిగి మొక్కలను పంపిణి చేశారు. కోండాపూర్‌లో పలు కాలనిలో యంగ్ పవర్‌పుల్ యూత్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నాటిన మొక్కలే పెరిగి భావి తరాలకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. చెట్లపై ఆధారపడి మనిషి జీవన ప్రక్రియ కొనసాగుతుందని, చెట్ల లేని పక్ష్యంలో మానవాళికి ముప్పువాటిల్లుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాగసముద్రం మాజీ సర్పంచు రేణు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అమీర్ హుస్సేన్, అంగర్‌వాడి టిచర్ పద్మ, బావాణి. ప్రమీల ఉన్నారు.

రహ'దారి' తప్పుతోందా?

- ● వివాదాస్పదంగా రింగ్‌రోడ్డు అంశం
- ● మాస్టర్ ప్లాన్ ప్రకారమే రోడ్డు నిర్మించాలని డిమాండ్

మంచిర్యాల టౌన్: జిల్లాకేంద్రం మంచిర్యాల రోజురోజుకూ విస్తరిస్తుండడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. వాహనాల రద్దీ పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, 2012లో అప్పటి మున్సిపల్ పాలకవర్గం రింగ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా అధికారులు, పట్టణంలోని లక్ష్మీ టాకీస్ నుంచి రాముని చెరువు, గోపాల్‌వాడ మీదుగా శ్రీశ్రీనగర్‌వద్ద మెయిన్‌రోడ్డును కలిసేలా 100 ఫీట్ల రింగ్‌రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం శాటిలైట్ ద్వారా సర్వే జరిపి రోడ్డు ఏర్పాటుకు మార్కింగ్ చేశారు. అనంతర కాలంలో ఈ రింగ్ రోడ్డు నిర్మాణం వాయిదాపడింది. ఇటీవల జిల్లాకేంద్రం కావడంతో పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకొని తిరిగి రోడ్డు నిర్మాణానికి అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఈ నెల 8న మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణానికి మార్కింగ్ చేసేందుకు వెళ్లగా గోపాల్‌వాడవద్ద స్థానికులు అడ్డుకొని ఆందోళనకు దిగారు.

● మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఇలా..



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న స్థానికులు (ఫైల్)

2012లో రూపొందించిన మాస్టర్‌ప్లాన్ ప్రకారం రింగ్ రోడ్డు గోపాల్‌వాడవద్ద సర్వే నంబర్ 99, 100, 114, 115, 248, 268, 269, 272, 275, 276లోని భూముల్లోంచి వెళ్లాల్సి ఉన్నది. కానీ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజాప్రతినిధులు తమ ప్లాట్లను కాపాడుకునేందుకు మాస్టర్‌ప్లాన్‌ను కాదని, సర్వే నంబర్ 97, 248, 249, 250, 259, 260, 263, 264 భూముల్లోంచి రింగు రోడ్డు వేసేందుకు అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా జరిగిన సర్వేను ఇటీవల ప్రజలు అడ్డుకున్నారు. బడాబాబుల కోసం రోడ్డు దిశను మార్చడంవల్ల విలువైన తమ పట్టాభూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా, ముందుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణం కోసమంటూ తమ భూముల్లో కందకాలు తవ్వించి, రింగురోడ్డు కూడా అలాగే వెళ్తుందని కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

● శాటిలైట్ సర్వే అమలుపై సందేహాలు..

పట్టణంలోని ఏడోవార్డు గోపాల్‌వాడ వద్ద రింగు రోడ్డు నిర్మాణంలో శాటిలైట్ ద్వారా జరిగిన సర్వే అమలవుతుందో లేదోనని ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. 2012లో నూతన పట్టణ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)ను రూపొందించి రింగ్ రోడ్డుకు మార్కింగ్ చేయగా, ప్రస్తుతం మరోసారి మార్కింగ్ చేయాలంటూ రీసర్వే చేపట్టడంపై అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావుతోపాటు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్, హైద్రాబాద్‌లోని టౌన్, కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్, వరంగల్‌లోని రీజనల్ జాయింట్ డైరెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా స్పందించడం లేదని వాపోయారు. తమకు న్యాయం జరగకపోతే ఆందోళనలు చేస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

● శాటిలైట్ సర్వే ప్రకారం రోడ్డు నిర్మించాలి

చుంచు శ్రీనివాస్, గోపాల్‌వాడ



మంచిర్యాల మున్సిపాలిటీ 2012లో ఆమోదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 ఫీట్ల రింగ్ రోడ్డుకు మార్కింగ్ చేయాలి. శాటిలైట్ సహాయంతో చేపట్టిన సర్వే ప్రకారమే ముందుకుపోవాలి. మార్కింగ్ మార్చేందుకు చేపట్టబోయే సర్వేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోం.

● మాస్టర్‌ప్లాన్ అమలుచేయాలి

దొడ్డి లక్ష్మి, గోపాల్‌వాడ



రింగు రోడ్డు నిర్మాణంలో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి. కొంతమంది బడాబాబుల ప్రయోజనం కోసం మా లాంటి పేదల కడుపు కొట్టడం అన్యాయం. మా పంట భూముల్లో దౌర్జన్యంగా కందకాలు తీయడానికి ప్రయత్నిస్తున్నారు. మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా రోడ్డు నిర్మిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోం.

● మాస్టర్‌ప్లాన్ ఆధారంగా సర్వే

-శ్రీకాంత్, మునిపల్ కమిషనర్



100 ఫీట్ల రింగు రోడ్డు నిర్మాణంలో భాగంగా 2012లో రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌ను అమలుచేస్తాం. ప్రజలు ఆందోళనపడాల్సిన అవసరం లేదు. ఆగస్టు 15 తర్వాత సర్వే జరుపుతాం. అప్పటి శాటిలైట్ సర్వే ఆధారంగానే రోడ్డుకు మార్కింగ్ చేస్తాం. ఇందులో పట్టా భూములుంటే ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారం చెల్లిస్తాం.


కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

» కోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రికార్డు
» ఏడాదిలో 70 సాధారణ ప్రసవాలతో మంచిర్యాల జిల్లాలో టాప్
» వైద్యసిబ్బందికి ఉన్నతాధికారుల ప్రశంసలు

కోటపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుఖప్రసవాలకు నిలయంగా మారింది. ఏడాదిలో 75 సాధారణ ప్రసవాలు చేయడం ద్వారా మంచిర్యాల జిల్లాలో రికార్డు నెలకొల్పడంతో 'ఉత్తమ ప్రాంతీయ ఆసుపత్రి'గా గుర్తింపు పొందింది. ◆ కోటపల్లి

సుఖప్రసవాల 'కోట'

గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిపించుకునేందుకు గర్భిణులు వెనుకంజ వేసే వారు. కానీ వైద్యసిబ్బందిలో వచ్చిన మార్పు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పెరిగిన మౌలిక వసతులతో క్రమంగా పరిస్థితి మారుతున్నది. ఇందుకు కోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రమే నిదర్శనం. ఇక్కడ వైద్యసిబ్బంది అంకితభావం, సమష్టికృషితో ఒక్క ఏడాదిలోనే 75 సాధారణ ప్రసవాలు జరిగాయి. ఫలితంగా మంచిర్యాల జిల్లాలో ఉత్తమ ప్రాంతీయ ఆసుపత్రిగా అవార్డు అందుకున్నది. ఒకప్పుడు ఇక్కడ రోజుకు 4, 5గా ఉన్న ఓపీ(ఔట్ పేషెంట్స్), ప్రస్తుతం 50నుంచి 100కు పెరిగింది. 24గంటల పాటు వైద్య సేవలతో ప్రజలకు కొండంత అండగా నిలుస్తున్నది.

● **ఆరోగ్య పథకాలపై విస్తృత ప్రచారం..**

ఇక్కడి వైద్యసిబ్బంది మాతాశిశు మరణాలను అరికట్టేందుకు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను పకడ్బందీగా అమలుచేయంతో పాటు పీఎంఎస్‌వై, ఐడీసీఎఫ్‌తో పాటు వివిధ రకాల టీకాలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి మంగళవారం, ప్రతి నెలా 9వ తేదీన గర్భిణులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నారు. దీంతో మండలంలోని గర్భిణులు కోటపల్లి పీహెచ్‌సీ ముందు క్యూ కడుతున్నారు.


ఒకే రోజు ప్రసవించిన ముగ్గురు బాలింతలతో వైద్యులు

● **పెరిగిన ప్రసవాలు..**

వైద్యసిబ్బంది అంకితభావానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ తోడుకావడం వల్లే ఆసుపత్రిలో ప్రస వాలు గణనీయంగా పెరిగాయి. ఇక్కడి వైద్యులు సాహిత్య, నిఖిల్‌గౌడ్, ఆయుష్ వైద్యురాలు పద్మజతో పాటు స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్య కర్తలు, ఆరోగ్య పర్యవేక్షణలు, హెల్త్ అసిస్టెంట్లు సమన్వయంతో విధులు నిర్వర్తిస్తున్నారు. ఫలితంగా ఒకే రోజు మూడు ప్రసవాలు జరిగిన సందర్భాలూ ఉన్నాయి. ప్రభుత్వం కూడా కేసీఆర్ కిట్లు, ఆర్థిక సాయంతో ప్రోత్సహించింది. మంచిర్యాల జిల్లాలో 17 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలుండగా, గతేడాది 77 ప్రసవాలతో కోటపల్లి ఆరోగ్య కేంద్రం ప్రథమ స్థానంలో నిలువగా ఇటీవల జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ చేతుల మీదుగా ఇక్కడి వైద్యులు అవార్డు అందుకున్నారు. జూన్ 2 నుంచి ఇప్పటి వరకు గడిచిన రెండు నెలల్లో మరో 15 ప్రసవాలు జరగడం విశేషం.


గర్భిణులకు పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

సమష్టికృషి వల్లే..

-సాహిత్య, వైద్యాధికారి



వైద్యసిబ్బంది సమష్టి కృషి వల్లే ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగింది. ఒక ప్రణాళిక ప్రకారం ముందుగా గ్రామాల్లో గర్భిణుల వివరాలు సేకరించి, వారి వద్దకు వెళ్లి అవగాహన కల్పించాం. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకుంటే ఎలాంటి ప్రయోజనాలుంటాయో వివరించాం. ప్రసవం అయ్యే వరకు అన్ని పరీక్షలు నిర్వహిస్తూ, మందులు పంపిణీ చేశాం. చిన్నారులకు అందించే టీకాలపైనా వారిలో చైతన్యం కల్పించాం.

మైదానం ఉన్నా..
నిర్వహణ సున్నా!

మందమర్రి పట్టణం నడిబొడ్డున ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానం, నిర్వహణ లోపంతో అస్తవ్యస్తంగా మారింది. నాలుగెకరాల్లో విస్తరించి ఉన్నా క్రీడాకారులు, విద్యార్థులు వినియోగించుకోలేని దుస్థితి నెలకొన్నది. ఒకప్పుడు ఈ పాఠశాలలో సీటు దొరకడం గగనంగా ఉండేది. ప్రజాప్రతినిధులతో పైరవీ చేయించుకోవాల్సి వస్తున్నది. కాలం గడుస్తున్నకొద్దీ పాఠశాలతో పాటే క్రీడామైదానం తన ప్రాభవాన్ని కోల్పోయింది. ◆ మందమర్రి

● **క్రీడలకు పెట్టింది పేరు..**

మందమర్రి జిల్లా పరిషత్ పాఠశాలకు విశాలమైన మైదానం ఉండడంతో గతంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు వెలుగులోకి వచ్చారు. సాయంత్రం పీఈటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో శిక్షణ ఇచ్చేవారు. పట్టణంలోని క్రీడాకారులు సైతం ఉదయం, సాయంత్రం వేళల్లో, సెలవుదినాల్లో ఈ మైదానంలో సాధనచేసేవారు. పట్టణవాసులు వాకింగ్‌కు కూడా ఈ మైదానం పనికివచ్చేది. కానీ ఇప్పుడు పాఠశాలలో పీఈటీ లేడు. ఆటలు లేవు. దీంతో మైదాన నిర్వహణను గాలికివదిలేశారు. దీంతో ఆటస్థలం మొత్తం పిచ్చిమొక్కలతో నిండిపోయింది. విద్యార్థులు ఇటువైపు వెళ్లేందుకే జంకుతున్నారు. రాత్రిపూట ఈ మైదానం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మందుబాబులు, జులాయిల ఆగడాలకు అడ్డులేకుండా పోయింది. చుట్టపక్కల వారు బహిర్భూమికి కూడా వినియోగిస్తున్నారు. పాఠశాలకు ఉన్న ప్రహరీ దెబ్బతినగా, అందులోంచి చెత్తాచెదారాన్ని పారబోస్తున్నారు. కనీసం స్వచ్ఛభారత్ సందర్భంగానైనా ఉపాధ్యాయులు మైదానాన్ని బాగుచేసుకునేందుకు చొరవ చూపలేదు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి, ఈ క్రీడామైదానాన్ని బాగుచేయాల్సిన అవసరం ఉంది.


పాఠశాలకు వెనుక భాగంలో ఉన్న పిచ్చి మొక్కలు


పాఠశాల మైదానంలో చెత్త చెదారం

క్రీడలకు దూరమవుతున్నారు

-రంగు శ్రీనివాస్



పాఠశాల మైదానంలో పిచ్చిమొక్కలు పెరిగాయి. చెత్తాచెదారంతో నిండిపోయింది. విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. పట్టణవాసులకు కూడా గతంలో ఈ మైదానం పనికివచ్చేది. పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ మైదానాన్ని పట్టించుకోకపోవడం దారుణం.

జులాయిలకు అడ్డాగా..

- బండారు రవికుమార్



పాఠశాలకు ఆనుకొని ఉన్న ఈ క్రీడామైదానం తాగుబోతులకు, జులాయిలకు అడ్డాగా మారింది. పిచ్చిమొక్కలతో, చెత్తాచెదారంతో నిండిపోయింది. పట్టణవాసులు వాకింగ్ చేయాలన్నా, క్రీడాకారులు సాధన చేయాలన్నా సాధ్యం కాని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించాలె.

చెత్తాచెదారం తొలగించాలి

- టీ శ్రీనివాస్



ఈ పాఠశాల మైదానంపై అధికారులు స్పందించాలి. అందులోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించాలి. విద్యార్థులు క్రీడలు ఆడుకునేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించాలి. మైదానంలో మల, మూత్ర విసర్జన వల్ల విద్యార్థులకు వ్యాధులు సోకే ప్రమాదముంది.

పాదాలు జరభద్రం!



దండేపల్లి: ఎండకాలం తర్వాత వచ్చే వర్షాకాలం శరీరానికి, మనసుకు హాయిగొలుపుతుంది. కానీ రోగాలను కూడా తెచ్చిపెడుతుంది. వర్షాకాలంలో చాలా మందిని, ముఖ్యంగా మహిళలను పాదాల ఇన్‌ఫెక్షన్ బాధపెడుంది. బురద నీటిలో నడవడం, వర్షపునీటిలో నానడం వల్ల ఫంగస్ ఇన్‌ఫెక్షన్ సోకుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే పాదాల పగుళ్ల మంట పుట్టించడంతో పాటు చర్మ వ్యాధులు కూడా సోకే ప్రమాదముంది. అందుకే ఈ సీజన్‌లో పోదాల సంరక్షణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● **ఈ జాగ్రత్తలు పాటించండి..**

❖ వీలైనంత వరకు షూస్ ధరించవద్దు.

● **వర్షాకాలంలో సంరక్షణ తప్పనిసరి**

వర్షంలో తడిసినప్పుడు, నీటిలో నడిచినప్పుడు షూస్ తడియుచ పాదాలకు ఫంగస్ సోకే ప్రమాదముంది.

❖ వర్షంలో తడిసినా, వర్షపు నీటిలో నడిచినా ఇంటికి రాగానే పాదాలను శుభ్రంగా కడుక్కోవాలి. అనంతరం తడి లేకుండా తుడుచుకోవాలి. ముఖ్యంగా కాలి వేళ్ల మధ్య పదన లేకుండా జాగ్రత్తపడాలి.

❖ రాత్రి పడుకునే సమయంలో పాదాలకు మాయిశ్చరైజర్ గానీ ఆలీవ్, ఆల్మండ్ ఆయిల్‌గానీ రాసుకోవాలి.

❖ వారానికోసారి ఇంట్లోనే పెడిక్యూర్ చేసుకోవాలి. ఒక చిన్న టబ్బులో గోరు వెచ్చని నీరు పోసి అందులో నిమ్మరసం, హ్యాండ్‌వాష్ లిక్విడ్ వేసి బాగా కలిపి అందులో పాదాలను ఉంచి శుభ్రపరుచుకోవాలి. అనంతరం పాదాలను తడి లేకుండా తుడుచుకోవాలి.

❖ డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు పాదాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఇన్‌ఫెక్షన్ సోకితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

అరచేతిలో
తపాలా సేవలు

రామకృష్ణాపూర్: కేంద్రప్రభుత్వం తపాలా సేవల్ని విస్తృతం చేస్తున్నది. ఇందులో భాగంగా అన్‌లైన్ సేవలకు తెరతీసింది. దీంతో ఖాతాదారులకు సత్వర, నాణ్యమైన సేవలు అందుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు, ఇంట్లోంచే అన్ని కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం కల్పిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల శాఖలను సైతం అనుసంధానించుకుంటూ ముందకుపోతున్నది. ఈక్రమంలో పోస్ట్ ఇన్ఫో యాప్ నూతన వెర్షన్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా సరికొత్త ఫీచర్లు, వేగవంతమైన సేవలతో ముందుకువెళ్తున్నది.

● **యాప్ సేవలు**

వివిధ జీవిత బీమా పాలసీలకు సంబంధించిన చెల్లించాల్సిన ప్రీమియం, కాలపరిమితి తదితర అంశాలను తెలుసుకోవచ్చు. ప్రతి నెలా చెల్లించగలిగిన మొత్తం, మన

● **పోస్ట్ ఇన్ఫో యాప్‌తో బహుళ ప్రయోజనాలు**

వయస్సు నమెదు చేస్తే సంబంధిత పాలసీని సూచిస్తుంది. ప్రీమియం ఎన్ని సంవత్సరాలు కట్టాలి? కవరేజీ ఎంత? గడువు ముగిసిన తర్వాత ఎంత మొత్తం వస్తుంది? లాంటి వివరాలు కనిపిస్తాయి. తపాలా శాఖ పరిధిలో అమలవుతున్న విభిన్న రకాల పొదుపు ఖాతాల గురించి తెలుసుకోవచ్చు. నెలకు మనం కట్టే సొమ్ము, వచ్చే వడ్డీ ఒక్క క్లిక్‌తో ప్రత్యక్షమవుతాయి. తపాలా కార్యాలయాల్లో అన్‌లైన్ సేవలు అమలు కావడంతో వినియోగదారుల కోసం ఏటీఎం యంత్రాల ఏర్పాటు చేస్తున్నారు. పోస్టాఫీస్ అందజేసే ఏటీఎం కార్డులతో ఏ బ్యాంకుల ఏటీఎం నుంచైనా నగదు తీసుకునే సౌకర్యం కల్పిస్తున్నారు.

● **కొత్త బీమా పథకాలు..**

❖ **అటల్ ఫించన్ యోజనా:** ఈ బీమా పథకం కోసం తపాలా కార్యాలయంలో ఖాతా తెరవాలి. 18 నుంచి 40 ఏళ్ల వయస్సు ఉన్నవారు ఇందులో చేరవచ్చు. ప్రతి నెలా రూ.1000 నుంచి 5వేల దాకా జమచేసుకోవచ్చు.

❖ **ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనా:** 18 నుంచి 50 ఏళ్ల వయస్సుగల వారు ఈ పథకంలో చేరవచ్చు. ఏడాదికి రూ:330 చెల్లించాలి. ఖాతాదారు ఏ కారణం చేత మరణించినా రూ.2 లక్షల దాకా పరిహారం అందుతుంది.

❖ **ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనా:** వయస్సు 18 నుంచి 70 ఏళ్ల వరకు అర్హులు. ప్రీమియం ఏడాదికి రూ.12. ప్రమాదంలో మరణిస్తే రూ.2 లక్షలు, అంగవైకల్యం సంక్రమిస్తే రూ. లక్ష పరిహారం అందుతుంది.





1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్లు మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం


1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నువముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !

WORLD elephant DAY August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

రంగులద్దండి




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

HIT.. SUPERHIT.. నేడే చూడండి



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00,12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR Cinemas Inorbit Mall 10.30,1.35,4.20,7.05,10.10
PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR Cinemas Central Mall 10.55,2.00,4.25,7.15,10.25
PVR Cinemas Froum Mall 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20
INOX - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas Ameerpet - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis Kukatpally - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - Malkajgiri - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis Attapur - 10.10,1.10,4.10,7.10,10.10
Asian GPR Multiplex Kukatpally 10.25,4.20,7.40,10.20
Asian Cinemas Attapur 10.25,1.20,1.40,4.15,7.15,10.15
Asian Radhika Moviplex 10.30,4.20,7.20,10.20
Asian Cinesquare Uppal 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
Miraj - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK Multiplex L.B.Nagar 10.45,4.15,7.15,10.15
Asian Cinemas 10.40,1.40,4.35,4.45,7.30,10.25
Geetha Asian 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 Cinemas 9.40,10.00,12.40,3.50,6.55,10.00

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC - కరీంనగర్ 11.00,7.45,10.40
- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM
SVC సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఇక్రిశాట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం

● ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఆర్వీ కర్ణన్

ఉట్నూర్: మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధి 150 అంగన్‌వాడీ కేం ద్రాలు, 80 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పి ల్లలకు అంతర్జాతీయ ఆహార పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్) ఆధ్వర్యంలో తయారుచే యనున్న పౌష్టికాహారాన్ని ప్రయోగాత్మకం గా అందించనున్నట్టు మంచిర్యాల కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఆర్వీ కర్ణన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది తో శుక్రవారం సమావేశమై మాట్లాడుతూ, ఇక్రిశాట్ సూచన మేరకు తయారుచేయబడిన బిస్కెట్లు, ఉప్మా తదితరాలను అందిస్తామన్నారు. వీటిని ఉపయోగిస్తే రక్తహీనతతో బాధపడుతున్న వారిలో హిమోగ్లోబిన్ పెరుగుతుందని, దీనిని ఉదయం పూట అం దజేయాలన్నారు. పౌష్టికాహారం అందించే ముందు పిల్లలు, మహిళల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించా రు. వారు తీసుకుంటున్న తీరు, న్యూట్రిషన్ బిస్కెట్లు తీసుకోకముందు వారి స్థితి, ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్ శాతం నమోదుచేసుకోవాలన్నారు. ఈ పథకాన్ని ప్రయోగాత్మకం గా ఉట్నూర్ మండలంలో చేపడుతున్నట్టు చెప్పారు.

కుమ్రం భీం మ్యూజియంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

కుమ్రం భీం జిల్లా జోడేఘాట్‌లోని కు మ్రం భీం మ్యూజియంలో క్యూరేటర్, వాచ్‌మెన్ కం ఆఫీస్ సబార్డినేట్, స్వీపర్ ఉద్యో గాలకు సంబంధించి ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఆర్వీ కర్ణన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలోని పీఎం ఆర్సీ సమావేశ మందిరంలో వీరికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో డీడీ పోశం, డీటీడీవో కృష్ణానాయక్, ఏపీవో (జనరల్) నాగోరావు, ఎటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లకె రావు, క్యూరేటర్ సత్యనారాయణ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇదిలా ఉండగా 2016లో ప్రభుత్వం మంజూరుచేసిన హెల్త్ అసిస్టెంట్ (పురుషులు) ఉద్యోగాల కోసం 27 పోస్టులకు ఇంటర్వ్యూలు డీఎంహెచ్‌వో డాక్టర్ చందు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడీఎంహెచ్‌వో డాక్టర్ బాలు, డీఎంవో రవికుమార్, డీడీఎంహెచ్‌వో డాక్టర్ వసంత్‌రా వు, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ సైకత్‌దత్తామజుందార్, డాక్టర్ అర్వాజీ, సైంటిఫిక్ ఆఫీసర్ ప్రియాంక, అగ్రి బిజినెస్ సీడ్ ఆఫీసర్ హర్షవర్ధన్‌మానే, సంతోష్, ఏపీడీ రామకృష్ణ, ఏరియా కోఆర్డినేటర్ మల్లేష్, సీడీపీవో ఉమ, సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు 'శ్రావణ' శోభ

నస్పూర్‌లోని గణపతి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు →



శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రత్యేక పూజలు, వ్రతాలు చేస్తున్న భక్తులతో దైవక్షేత్రాలు కిటకిటలాడుతున్నాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా పలు ఆలయాలో భక్తులు సత్యనారాయణ వ్రతాలు ఎక్కువగా నిర్వహించుకున్నారు.

● ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతాలతో దైవక్షేత్రాల్లో సందడి

● సత్యనారాయణస్వామి వ్రతాలు

దండేపల్లి: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం వందలాది మంది భక్తులు శ్రావణ మాస ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే భక్తులు గూడెం సమీపంలోని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీసత్యనారాయణ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వందలాది మంది భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను గావించారు.



చంద్రవెల్లి గ్రామంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

● బెల్లంపల్లి మండలంలో..

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో మార్పు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్రామంలోని సోమేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో భక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



← గూడెం శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలో వ్రతాలు చేస్తున్న భక్తులు

● విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

మందమర్రి రూరల్ : మందమర్రి పట్టణంలోని స్టేషన్ రోడ్ రెండవ జోన్‌లోని వీర బ్రహ్మేంద్రస్వామి ఆయలంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. అనంతరం మహిళలతో కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ప్రతిష్ఠించే విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళల కోలాటాల ప్ర ఆడుతూ, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు సాగింది. కందుకూరి రామ బ్రంహాంచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయల ప్రధాన అర్చకులు భీ రామాచారి, ఆలయ పూజారి కుసుమ కుమారచారీ, నర్సింహచారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కోలాటం ఆడుతున్న మహిళలు

లక్ష్మీగణపతి హోమం

నస్పూర్: శ్రావణ మాస సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని నస్పూర్ మండలంలోని హౌసింగ్ బోర్డుకాలనీలోని లక్ష్మీగణపతి దేవాలయంలో శుక్రవారం 21 కలశ స్థాపన, గణపతి, లక్ష్మీగణపతి హోమం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున 4.30 గంటలకు షోడశ ద్రవ్యాభిషేకం, ఉదయం 8 గంటలకు లక్ష్మి గణపతి హోమం, సంకష్టహర చతుర్థి వ్రత ఉద్యాపన హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కిలోల నెయ్యితో స్వామి వారికి నెయ్యాభిషేకంగా జరిగింది. స్వామిని దర్శించుటకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి, ప్రధాన పూజారి వంశీకృష్ణ శర్మలు తెలిపారు



గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు →

ఉధృతంగా 'ప్రాణహిత' ప్రవాహం

కోటపల్లి : మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షాలతో చిన్న చితక వాగులు, ఒర్రెలు పొంగి వాటి వరద ప్రాణహిత నదిలో కలువగా శుక్రవారం సాయంత్రం వరకు నదీ ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలానికి ఆనుకొని నది ప్రవహిస్తుండడంతో మండలంలోని సరిహద్దు గ్రామాల నుంచి మహారాష్ట్రకు రాకపోకలను నిలిపి వేశారు. నదీ ప్రవాహం ఇంకా పెరిగితే ఒడ్ల పాలెం సరిహద్దులోని పత్తి చేలల్లోని నీరు వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలిపారు. మరోవైపు ప్రాణహిత నది ప్రవాహం బబ్బెర వద్ద గోదావరి నదిలో కలుస్తుండడంతో బ్యాక్ వాటర్ స్థానిక వాగుల్లోకి నీరు వస్తోంది. దీంతో సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.



వర్షాలు కురవాలని వరుణయాగం



వరుణ యాగం నిర్వహిస్తున్న గ్రామస్థులు

కౌటాల : వర్షాలు కురవాలని కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని కంకాలమ్మ ఆలయంలో శుక్రవారం వరుణ యాగాన్ని నిర్వహించారు. కౌటాల సర్పంచ్ బండి రమా రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన వేద పండితుడు భవానీ స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు లేక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, సమృద్ధిగా వర్షాలు కురిసి అన్నదాతను ఆదుకోవాలని వారు వేడుకొన్నారు. ఈ యాగంలో సర్పంచ్ రమారాజేందర్‌గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్యతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ సుల్వ కళ్యాణి కనకయ్య, ఉప్పుల సత్యనారాయణ, అల్లాడి రాములు దంపతులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.